




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం








సంపుటి - 04 సంచిక - 249 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 7 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-


## అపహాస్యం పాలుఅవుతున్న
# ఒంటరి మహిళా పెన్షన్...?

- ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటేగా..?
- పచ్చని సంసారంలో మాయదారి" పెన్షన్ అలజడులు"..?
- భర్తలు సజీవంగానే ఉన్న.. అడ్డు అదుపు దర్జాగా పెన్షన్..?
- నెలనెలా కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా..?
- ప్రభుత్వ పెద్దలకు తెలిసినా గాని అడ్డు చెప్పని వైనం..?



2 లో..

## మూసీ నది పేరు
# ఎందుకు పెట్టరు?

- సీఎం రేవంత్ రెడ్డి

- మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నామన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ కంపు కొడుతోంది కాబట్టే ఆ పేరు ఎవరూ పెట్టుకోరని వెల్లడి
- మూసీని అద్భుతంగా తీర్చిదిద్దితే తప్పకుండా ఆ పేరు పెట్టుకుంటారని ధీమా

**హైదరాబాద్ అక్షర విజేత,**
మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఓ ఆసక్తికర అంశాన్ని లేవనెత్తారు. కృష్ణా, గోదావరి, యమున, గంగ, కావేరి, సరస్వతి... ఇలా అన్ని నదుల పేర్ల మీద మన ఆడబిడ్డలకు పేర్లు పెట్టుకుంటామని, కానీ మూసీ నది పేరు మీద మాత్రం ఎవరూ పేరు పెట్టుకోరని వెల్లడించారు. పవిత్రమైన ఇతర నదుల పేర్లు పిల్లలకు పెట్టుకుంటు న్నప్పుడు... ఏ తండ్రి అయినా తన బిడ్డకు మూసీ అనే పేరు పెట్టగలడా? అని ప్రశ్నించారు. ఆ మూసీ నది కంపు కొడుతోంది కాబట్టి ఎవరూ ఆ పేరు పెట్టుకోరని రేవంత్ రెడ్డి వివరించారు. మూసీ మురిగిపోయింది కాబట్టి, మూసీ విషంతో నిండిపోయింది కాబట్టి... ఈ పేరును పెట్టుకోవడానికి తల్లిదండ్రులు ఇష్టపడరు అని తెలిపారు. అందుకే మూసీ నది మురికిని ప్రక్షాళన చేయాలనుకుంటున్నానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గంగా, యమున, సరస్వతి నదుల మాదిరిగా మూసీ నదిని కూడా అద్భుతంగా తీర్చిదిద్దిన... తల్లిదండ్రులు తప్పకుండా తమ బిడ్డలకు మూసీ అని పేరు పెట్టుకుంటారు అని ధీమా వ్యక్తం చేశారు.



## మామడలో దుర్గమ్మ
# బోనాల పండగ





**అక్షర విజేత మామడ:**
మండల కేంద్రం లో ఆదివారం రోజున ఆడపడుచు ముత్తైదు మహిళలు బోనాలెత్తి చిన్నా, పెద్దా జనాలు అంతా కలిసి పోతురాజుల నృత్యాలతో మంగళ వాయిద్యాల నడుమ సందడి చేస్తూ వెళ్లి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. నల్దుర్తి గ్రామం లో కూడా దుర్గమ్మ పదకొండవ వార్షికోత్సవం సందర్భంగా భాజాభజంత్రీ ల నడుమ బోనాలెత్తిన మహిళామణులతో పాటు జనాలందరూ ఊరేగింపు గా బయల్దేరి వెళ్ళడం జాతర వాతావరణాన్ని తలపించింది. అనంతరం అమ్మవారి మొక్కులు తీర్చుకుని వేణుగోపాల స్వామి ఆలయ పరిసర ఆవరణ లో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## డ్రగ్స్ మత్తులో యువతి
# యువకుల హల్ చల్

- పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు




**అక్షర విజేత గద్వాల టౌన్**
అక్షర విజేత గద్వాల టౌన్ గద్వాల పట్టణం హమాలి కాలనీలో ఘటన..ఇద్దరు యువకులు,మరో యువతిని అదుపులోకి తీసుకున్న గద్వాల పట్టణ పోలీసులు,పారిపోయిన మరో యువఅదుపులో ఉన్న యువకులు జిల్లా నాయకులకు బంధువులుయువతి మహబూబ్ నగర్ కు చెందిన మహిళ గా భావిస్తున్న పోలీసులు పట్టుబడిన యువతి యువకుల మొబైల్ ఫోన్లలో డ్రగ్స్ కి సంబంధించిన ఫోటోలు వీడియోలు

## గల్ఫ్ నుండి సీఎం చొరవతో
# స్వదేశానికి రప్పించి కృషి

- మాజీ ప్రభుత్వవిప్, ఎన్నారై సెల్ అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**
సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా చిత్రహింసలకు గురైతున్న నిర్మల్ జిల్లా వాసి రాథోడ్ నాందేవ్ తమ బిడ్డను స్వదేశానికి రప్పించాలంటూ, బాల్కొండ మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులు సీ.ఎం. రేవంత్ రెడ్డి కి

2లో

## కేంద్ర మంత్రి
# కిషన్ రెడ్డికి వినతి

- అందెల శ్రీరాములు యాదవ్
- సీఎం రేవంత్ రెడ్డి ని, మెట్రో రైల్ ఎండిని కలిసి వినతిపత్రం అందజేస్తాం
- అందెల శ్రీరాములు యాదవ్

2లో





**అక్షర విజేత మహేశ్వరం**
ఇటీవల మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఫేజ్ 2 కి సంబంధించిన

# గల్ఫ్ నుండి సీఎం చొరవతో స్వదేశానికి రప్పించి కృషి

మొరపెట్టుకున్నారు. దీంతోరాష్ట్ర ప్రభుత్వ చొరవతో, ముఖ్యంగా బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, ప్రభుత్వ అధికారుల తీసుకువెళ్లి, సౌదీ అరేబియాలో ఎడారిలో ఒంటరిగా చిత్ర గురవుతున్న నిర్మల్ జిల్లా వాసి రాథోడ్ నాందేవ్ అనే వ్యక్తిని స్వదేశానికి చేరుకోవడం లో మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ వారి కుటుంబ సభ్యులు మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ ద్వారా హైదరాబాద్ తరలి వెళ్లి,స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తన వేదనను తెలియజేస్తూ నాందేవ్ పంపిన వీడియోపై స్పందించిన, ముఖ్యమంత్రి అతడిని తిరిగి దేశం రప్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తూ కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని,భారతీయ ఎంబసీలతో సంప్రదింపులు జరిపి, రాథోడ్ నాందేవ్‌ను స్వదేశానికి చేరుకునేలా చొరవ తీసుకున్నారు. హైదరాబాద్‌కు క్షేమంగా చేరుకున్న నాందేవ్ తన కుటుంబ సభ్యులతో వచ్చి సీఎం.ని కలిశారు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి కు, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ కలిసి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

కొత్త కారిడార్లను ప్రకటించారు అందులో కారిడార్ 4 విమానాశ్రయ మెట్రో కారిడార్ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు ఇట్టి రూట్ మ్యాప్ నాగోల్ నుండి ప్రారంభమై ఎల్బీనగర్ మందమల్లమ్మ చాంద్రాయణగుట్ట ఆరంగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కిలోమీటర్లు ఉంటుందని మరియు కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్లు అనగా 4 మరియు 9 కారిడార్లు కలిపితే 76 కిలోమీటర్లు గా ప్రకటించారు. దీంట్లో భాగంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,కారిడార్ 4 మరియు 9 రూటును మార్చాల్సిందిగా దానికి గాను నాగోల్ – ఎల్బీనగర్– మంద మల్లమ్మ – బాలాపూర్ చౌరస్తా శివాజీ చౌక్ – ఆర్ సి ఐ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ – మహేశ్వరం గేట్ – కందుకూర్ ఫోర్త్ సిటీ వరకు కొత్త రూట్ మ్యాప్ ను ప్రతిపాదించారు,ఈ కొత్త రూట్ మ్యాప్ ద్వారా 76 కిలోమీటర్లు మెట్రో లైన్ కేవలం 41 కిలోమీటర్ల తో పూర్తి చేయవచ్చని కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, కి వినతి పత్రం మరియు కొత్త రూట్ మ్యాప్ ను అందజేశారు. దానికి గాను కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి కి మరియు మెట్రో రైల్ ఎండి,కి కూడా ఇట్టి రూట్ మ్యాప్ ను మరియు వినతిపత్రం అందజేయాలని శ్రీరాములు,కి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కౌన్సిలర్ కాంటెకర్ మధుమోహన్, కార్పొరేటర్లు బిక్షపతి చారి బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి:

**- ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి**

**- ఆటో డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించిన యూనియన్ సిఐటియు నాయకులు**



**అక్షరవిజేత, మానకొండూరు :**
ఆదివారం మానకొండూరు మండలం ఈదులగట్టేపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అంగిడి రాజ్ కుమార్ కుటుంబాన్ని సిఐటియు యూనియన్ నాయకులు కరీంనగర్ జిల్లా పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అంగిడి రాజకుమార్ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు ఈ తరుణంలో శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమయి ఈ ఘటనలో వారి ఒక్కగానోక్క కుమారుడు అంగిడి సాయికుమార్ (7) అందులో ఊపిరాడక మృతి చెందాడు ఇది చాలా బాధాకరమైన విషయం వెంటనే ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురోజు కూలీ చేసుకుంటేనే బ్రతికే కుటుంబం అని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఆ కుటుంబానికీ ఇందిరమ్మ ఇల్లు అట్లాగే 10 లక్షల ఎక్స్ గ్రెసియా చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ ట్రాన్స్పోర్ట్ నాయకులు దండు నరసింహ స్వామి సురేందర్ రెడ్డి అయూబ్ పాల్గొన్నారు.

# అపహాస్యం పాలుఅవుతున్న"ఒంటరి" మహిళా పెన్షన్...?

**అక్షర విజేత నేలకొండపల్లి**
ఎన్నికల పుణ్యమా అని పలు పార్టీలు అధికారమే పరమావధిగా భావించి ఎన్నికల మేనిఫెస్టోలను తయారుచేసి అమలు చేస్తూ ఉంటాయి. ప్రజా ఆకర్షణ పథకాల ద్వారా ఓట్లను పొంది సీట్లు గెలిచి ప్రజాస్వామ్య బద్ధంగాఅధికారం చలాయిస్తూ దర్జాగా అనుభవిస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలలో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అవుతున్న సంబంధిత అధికారులు మాత్రం ఎందుకొచ్చిన గోల అంటూ కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వ పెద్దలకు తెలిసినప్పటికీ యధావిధిగా కొనసాగుతున్నది. తెలంగాణ వ్యాప్తంగా ఒంటరి మహిళలు పథకాన్ని ప్రవేశపెట్టి వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ప్రస్తుత ప్రభుత్వం 2016 రూపాయలను ఎటువంటి ఆధారం లేని నిరుపేదలైన ఒంటరి మహిళలకు అందించాలనే సంకల్పంతో అమలు జరుపున్నది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అర్హతలు లేని వారికి సైతం ప్రతినెలా పింక్షన్ అందజేస్తున్నట్లు అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి. కొందరు ఒంటరి మహిళ పెన్షన్ పొందేవారి భర్తలు ఉండి కూడా జిల్లావ్యాప్తంగా ఒంటరి మహిళ పెన్షన్ పొందుతున్నట్లు తెలుస్తోంది.

**ఒంటరి మహిళ పథకం పొందేందుకు ప్రభుత్వం నిబంధనలు ఇవే:**
ఒంటరి మహిళ పథకం ద్వారా
లబ్ధి పొందేందుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించింది. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ఒంటరి మహిళ సంవత్సరానికి ?150,000 వార్షిక ఆదాయాన్ని కలిగి ఉండాలి పట్టణ ప్రాంతాలు అయితే రెండు లక్షల రూపాయల ఆదాయం కలిగి ఉండాలని గల్ఫ్ దేశాలలో భర్త ఉండి ఏదైనా దేశంలో జైల్లో ఉన్నవారు. గ్రామీణ ప్రాంతాలలో వివాహం కానీ 30 సంవత్సరాలు లోపు మహిళలు పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు పైబడిన మహిళలు ఒంటరి మహిళ పథకానికి అర్హులు. భర్త నుండి విడిపోయిన మహిళలు ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేనప్పటికీ స్థానిక తహసీల్దార్ ధ్రువీ కరణ ద్వారా నిర్ధారించవచ్చు కానీ పెన్షన్లు పొందే లబ్ధిదారులకు ఇటువంటి ధృవీకరణ పత్రాలు లేకుండానే జిల్లావ్యాప్తంగా వేలాదిమంది ఒంటరి మహిళ పెన్షన్ లు నెలనెలా పొందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ద్వారా పెన్షన్ తీసుకునే మహిళలు అనర్హులైనప్పటికీ అక్కడక్కడ కూడా దర్జాగా పెన్షన్ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక వేళ శాశ్వత ఉద్యోగం లేదా ప్రైవేటు ఉద్యోగం సంపాదించుకున్న మహిళ ఒంటరి మహిళ పెన్షన్ రద్దు చేయాల్సి ఉండగా కొన్ని కొన్ని చోట్ల జరగటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆత్మహత్య చేసుకున్న భర్తలు ప్రమాదాలలో మరణించిన రైతులు చేనేత కార్మికులు కుటుంబాలకు చెందిన ఒంటరి మహిళలకు వెసులుబాటు కల్పించినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నెల నెల పెన్షన్లు పొందుతున్నట్లు దీంతో ప్రభుత్వ ఖజానాపై కోట్లాది రూపాయల భారం అవుతుందనే ఆరోపణలు సైతం ఉన్నాయి. రేషన్ కార్డ్ ఆధార్ కార్డులో భర్తలకు సంబంధించిన వివరాలు ఉన్నా గాని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు అడ్డు చెప్పకపోగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ జోక్యం అవినీతి కి అలవాటు పడిన బ్రోకర్లు దళారులు ప్రమేయంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పెన్షన్ పథకం ఎంక్వయిరీలు జరిగేటప్పుడు కట్టుకున్న భర్తకు విడాకులు చేశారని రాకపోకలు లేవని పైరవీకారులతో తప్పుడు నివేదికలు తయారు చేయించి లబ్ధిదారులుగా జిల్లా వ్యాప్తంగా నమోదు చేపించారని ఆరోపణలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన తమ అనుచరులకు లబ్ధి చేకూర్చాలని ఆరోపణలు ఉన్నాయి. భర్తలు సజీవంగా ఉన్నప్పటికీ సంబంధం లేదన్నట్లుగా మాయదారి పెన్షన్ కోసం అడ్డదారులు తొక్కుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అనార్హులు పెన్షన్ పొందుతున్నట్లు అధికారులు తెలిసినప్పటికీ పట్టించుకోవటం లేదని ఆరోపణలు గత ప్రభుత్వం హయాము నుండి జరుగుతున్న తంతేనని పలువురు విమర్శిస్తున్నారు.

కాగా కొంతమంది పెన్షన్లు పొందే కుటుంబాలు యధావిధిగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెల వృధా అవుతున్న ప్రజాధనాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని అర్హులైన ఎటువంటి ఆసరా లేని ఒంటరి మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఇంద్రకీలాద్రిపై శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారం

**అక్షరవిజేత,గాంధారి:**
గాంధారి మండలం గాంధారి గ్రామంలో దుర్గాదేవి లు శ్రీ లలిత దేవి అవతారంలో దర్శనమిచ్చారుత్రిపురు సుందరి లేదా మహా త్రిపుర సుందరి (షోడసి , లలిత మరియు రాజరాజేశ్వరి )రూపాలలో ఒక మహా విధ్యలలో ఒక స్వరూపం. సాక్ష్యాత్ ఆదిపరాశక్తి. ముల్లోకాలకి సుందరి కావును త్రిపుర సుందరి అంటారు. పదహారేళ్ళ వయస్సు కల పదహారు వివిధ కోరికలు కలది కావున షోడసి అని పిలుస్తారు.త్రిపుర అనగా ముల్లోకములు. సుందరి అనగా అందమైనది. కావున త్రిపుర సుందరి అంటే ముల్లోకములని పాలించే సుందరి అని అర్థం.అయితే త్రిపుర అనే పదానికి అర్థాలు అనేకం. ఈ దేవతకి ఉన్న మూడు వివిధ రూపాల వల్ల కూడా ఆ పేరు వచ్చినదని సిద్ధాంతము కలదు. భాస్కరాచార్యులు రచించిన త్రిపుర ఉపనిషత్తులోఈ దేవత మూడు రూపాలలో ఉంటుంది.స్థూల (భౌతికం): ధ్యాన శ్లోకాలలో వివరించబడినది. బహిర్యాగంతో పూజించబడుతుంది.సూక్ష్మ (సున్నితం): మూల మంత్రాలలో వివరించబడినది. జపంతో పూజించబడుతుంది.పర (మహొాన్నతం): అంతర్యాగం (యంత్ర–మంత్ర ప్రయోగాలతో) పూజించబడుతుంది.కదంబవృక్షములు (కమిడి చెట్లు)వనముందు నివసించునదీ , ముని సముదాయమను కదంబవృక్షములను వికసిపంచేయు (ఆనందిప చేయు ) మేఘమాలయైనది , పర్వతముల కంటే ఎత్తైన నితంబు కలదీ , దేవతాస్త్రీలచే సేవింపబడునదీ, తామరలవంటి కన్నులు కలదీ , తొలకరిమబ్బు వలే నల్లనైనదీ , మూడు కన్నులు కల పరమేశ్వరుని ఇల్లాలు అగు త్రిపుర సుందరి.పురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవి ఉపసకులకు ఈమె ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేవ్వరీ స్వరూపము అమ్మ !పంచదశాక్షరి మహా మంత్రానికి అధిష్టాన దేవతగా పూజిస్తారు లలితా మహా త్రిపుర సుందరి దేవిని. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి అమ్మవారు ! చెరుక గడ , విల్లు , పాశాంకుసాలను ధరించిన రూపంలో , కుడివైపున సరస్వతి దేవి , ఎడమవైపున లక్ష్మీ దేవి , సేవలు చేస్తు ఉండగా , లలితా దేవి భక్తులను అనుగ్రహిస్తుంది.దారిద్రయ దుఖాలను తొలగించి , సకల ఐష్వర్య అభిష్టాలను అమ్మవారు సీద్ధింప చేస్తుంది.ఈమే శ్రీ విద్యా స్వరూపిణి. సృష్టి , స్తితి , సమ్హార స్వరూపిణి ! కుంకుమ తో నిత్య పూజ చేసె సువాసీనులకు ఈ తల్లీ మాంగళ్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.శ్రీచక్ర ఆరధన. కుంకుమ అర్చన , లలితా అష్టోత్తరముతో అమ్మని పూజించటం ద్వారా అమ్మ ప్రీతి చెందుతుంది. మాంగళ్య బలాన్ని కోరుతు సువాసీనులకి పూజ చెయ్యాలి.శ్రీ చక్రం లో బిందువు ఒకటిగానే కనిపించిననూ శాంతమయి అయిన ఆ దేవి మూడు వివిధ శక్తుల సమాహారము.ఇఛ్ఛా శక్తి : వామాదేవి , బ్రహ్మ యొక్క దేవేరిజ్ఞాన శక్తి : జ్యేష్ఠాదేవి , విష్ణువు యొక్క దేవేరిక్రియా శక్తి : రౌద్రి , శివుడు యొక్క దేవేరిఇవన్నీ సాక్ష్యాత్ అంబికా దేవి యొక్క రూపాంతరాలేలలిత అనగా ఆటలు ఆడునది అని అర్థము. సృష్టి , స్థితి



మరియు లయలు దేవి యొక్క ఆటలు.మోక్ష దాయకాలైన ఏడు క్షేత్రములలో కంచి క్షేత్రం ఒకటి. ఒకసారి వేదవేదాంగపారంగతుడు అయిన అగస్త్య మహర్షి కంచి క్షేత్రానికి వచ్చి , కామక్షి దేవిని పూజించాడు. అనేక సంవత్సరములు తపస్సు చేసాడు.అప్పుడు శ్రీ మహా విష్ణువు అతడికి హయగ్రీవ రూపములో ప్రత్యక్షమై ఎమి కొరిక అని అడగగా , మహర్షి అయ్నకు నమస్కరించి "పామరులైన ఈ మానవులు అందరికి మోక్షాన్ని పొందతానికి సులభమైన మార్గము ఎదైన ఉంటే , దానిని తెలియచెయ్యవల్సిందిగా ,లోక కల్యాణార్థం విష్ణువు మూర్తిని ప్రార్థన చేసాడు.దానికి హయగ్రీవుడు "మానవులకు భుక్తిని , ముక్తిని , దేవతలకు శక్తిని అనుగ్రహించే తల్లి , లలితా పరాశక్తి మాత్రమే" అని చెప్పి ఆ లలితా చరిత్రను అగస్త్యుడికి వివరముగ తెలియచేసాడు.అమ్మవారు భండాసురుడు అనే లోకపీడికుడను , పరమకీరతకుడను వధించే ఘట్టంలో దేవతలు అందరు అమ్మని ప్రార్థన చెయ్యగా , వారు చేసిన యాగం నుండి చిదగ్ని సంభుతిగా అమ్మ ఆవిర్భవించింది.భండాసురుదిని వధించటం కోసమే , సమస్త లోకాలను , దేవజాతులను , ప్రకృతిని , ప్రాణకొటిని, వస్తుజాలాన్ని , మరల సృష్టించటం , సమ్రక్షించుకోవడం కోసమే అమ్మ ఆవిర్భవించింది. ఆ విధముగా ఉద్భవించిన లలితాదేవి శరీరము , ఉదయిస్తున్న వెయ్యి సూర్యుల కాంతి వలే ప్రకాసించింది.అమ్మవారు సృష్టిలోని సౌందర్యమంతటికి అవధి ! అమ్మకి మించిన సౌందర్యము లేదు. భండాసురుదిని వధించే కార్యం లో , అద్భుతమైన ఆస్చర్యకరమైన యుద్ధం చేసిన లలితకు "కరాంగూళి నఖోత్పన్న నారయణ దశాకృతి " అనే నామం ఏర్పడింది.అమ్మవారి నామాలను నిత్యం స్మరించుకునే వారి ఇంట సమస్తమైన శుభాలు జరుగుతాయి. దేవి భాగవతం , లలితోపాఖ్యానం నిత్యం పఠన వలన అమ్మ అనుగ్రహాన్ని పొందుతారు భక్తులు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు

# నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**- శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్,మాజి ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**
నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జానం పేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు,,,జగత్తులో సర్వ మానావళి పై జగన్మాత ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే కిష్టయ్య,నేతలు,పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి



రెడ్డి,కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి,టీఎన్జీవోస్ తాలూకా అధ్యక్షులు మల్లయ్య,వెంకట్ రెడ్డి, పోలేపల్లి సందీప్ ప్రదీప్,గంగమోని సత్తయ్య,లింగారెడ్డి గూడ అశోక్ పాల్గొన్నారు...

# త్వరలో బీఆర్ఎస్ గూటికి గొంగళ్ళ రంజిత్ కుమార్

- ఆయనొచ్చకే ముహూర్తం ఫిక్స్
- బీసీ నేతలంతా ఒకే తాటిపైకి
- రంజిత్ కుమార్ చేరికతో మారనున్న గద్వాల రాజకీయం



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:** గద్వాల రాజకీయలు శేరవేగంగా పెను మార్పులు చొటుచేసుకుంటున్నాయి..గద్వాల నియోజకవర్గంలో ఆటు రాజకీయల్లో,ఇటు బిసిలా గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న గొంగళ్ళ రంజిత్ కుమార్ త్వరలో బిఆర్ఎస్ గూటికి వెళ్ళనున్నారు.గత 2023 ఎన్నికల్లో తనదైన మార్క్ చూపించుకున్న గొంగళ్ళ రంజిత్ కుమార్ ఈసారి గులాబీ పార్టీవైపు వెళ్లి టికెట్ కోసం గట్టిగా ప్రయత్నించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది..ప్రస్తుతం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన రాక అనంతరం ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు గొంగళ్ళ రంజిత్ కుమార్ సన్నిహితులు తెలిపారు.గత ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రేస్ పార్టీ గాలీ వీస్తే గద్వాలలో మాత్రం బిఅర్ఎస్ సత్తా చాటింది..గద్వాల బిఅర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు..ఒకవేళ గద్వాల బిఅర్ఎస్ పార్టీలలో ఉన్న బిసిలంతా ఒక్కటై వచ్చే ఎన్నికల్లో బీసీలకు టికెట్ కేటాయించుకుంటే గెలుపు నల్లేరు మీద నడకేనని రాజకీయ పండితులు విశ్లేషించుకుంటున్నారు..ఈ సందర్భంగా ఫోర్త్ ఏస్టేట్ ద్వారా గొంగళ్ళ రంజీత్ ను సంప్రదించగా మాకు, మా కార్యకర్తలకు బిఅర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హమీ ఇస్తే అప్పుడు మా కార్యకర్తల అభిప్రాయం తెలుసుకుని వాళ్లు సరేనంటే వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు...

# స్వతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత నర్సంపేట/** వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి గడ్డమీద జన్మించారు రాయలసీమ ప్రాంతంలో ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు కుంఫనీ(కంపెనీ)కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి.అలాగే ఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి , దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్య సమాజం మొత్తానికి సిగ్గు చేటు అని అన్నారు. అయన వారసత్వాన్ని యువత అందరూ ఆదర్శంగా తీసుకొని అన ఆశయాలను నెరవేర్చాలని కోరినారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం వడ్డెర సంఘం నాయకులు, ఓర్సు ముత్తయ్య రాపోలు నాగేందర్ రాపోలు శీను ఓర్సు తిరుపతి పెండ్యాం రామానంద్ వేముల సాంబయ్య గౌడ్ సొల్తీ సారయ్య గౌడ్ ఆలకుంట నాగులు ఓర్సు పెద్ద సాంబయ్య ఓర్సు మల్లేష్ ఓర్సు నాగరాజు సంపంగి సాయికుమార్ ఓర్సు ఇద్దయ్య ఓర్సు వెంకన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## కూష్మాండా దేవీ- శ్రీ వనదుర్గాదేవి

# అలంకారంలో ఏడుపాయల అమ్మవారు

## అమ్మవారికి కుంకుమార్చనలు - దర్శించుకున్న భక్తులు





**అక్షరవిజేత,పాపన్నపేట** శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా, దుర్గానామస్మరణలతో మారుమ్రోగుతూ భక్తితన్మయంతో జరుగుతున్నాయి. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజైన అదివారం ఉత్సవ మండపంలో కూష్మాండ దేవీ-శ్రీ దుర్గాదేవి అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వన దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. అదివారం ఉదయం ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారికి, గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో కూష్మాండ దేవీ అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ అమ్మవారికి పట్టువస్త్రం సమర్పించి, అమ్మవారికి కుంకుమార్చన విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి మంజీరలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.అమ్మవారికి సాయంకాల ప్రత్యేక పూజల అనంతరం రాత్రి భజనలు,భక్తి రసమయ గేయాలు భక్తులను అలరిస్తున్నాయి.

## దన్వాడలో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేసిన ఎంఎల్ఏ చిట్టెం పర్ణిక రెడ్డి





**అక్షర విజేత నారాయణపేట /దన్వాడ** ధన్వాడ మండల కేంద్రంలో ధన్వాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ని నారాయణపేట శాసన సభ్యురాలు చిట్టెంపర్నిక రెడ్డి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో చిట్టెం మాధవ రెడ్డి నరహరి ఉదయభాను పంది రంచేంద్రి మకం సురేందర్ పగడకుల శ్రీను జట్రం గోపి చిట్టెం రఘు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## శ్రీ లలిత త్రిపుర సుందరరీ

# దేవిగా అమ్మవారు



**అక్షర విజేత మరిపెడ:-** కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా గుండెపుడి గ్రామంలో జరుగుతున్నాయి. నవరాత్రులలో నాలుగో రోజు ఆదివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి అలంకార సేవ.. దర్శనం, ప్రాత కాల పూజ అర్చనలు పారాయణములు, గాయత్రి జపాలు, లలిత సహస్రనామార్చన, మధ్యాహ్న పూజ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం శ్రీదేవి చతుషష్ఠ ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ జరిపారు. గ్రామ ఆడపడుచులు ఆదివారం ఐదవ రోజు కావడంతో బతుకమ్మ అట్లు లేదా దోశలు నైవేద్యంగా సమర్పించారు. కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఊరు వాళ్ళు అంతా కలిసి బతుకమ్మలు పేర్చి అమ్మవారి చుట్టూ తిరిగి ఉయ్యాల ఆటపాటలతో సందడి చేశారు. ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న సీతారాముల వారి దేవస్థానం ముందు గౌరమ్మని పూజించి నీటిలో నిమజ్జనం చేశారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చిలుమల సుహాసిని రెడ్డి నియామకం పై హర్షం!

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త!!**



అక్షర విజేత ,శివంపేట.

కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకురాలు అయిన చిలుమల సుహాసిని రెడ్డి ని జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండల పార్టీ సీనియర్ నాయకులు పి. నవీన్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు . ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు నియోజవర్గం ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.పోరాట పటిమగల సుహాసిని రెడ్డి హయాంలో పార్టీ మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధి ప్లాట్, విల్లాస్, రిసార్ట్స్‌లను ప్రారంభించిన తెలుగు సినిమా హీరోలు ఎమ్మెల్యే బాలునాయక్






**అక్షరవిజేత, దేవరకొండ**

చింతపల్లిమండల పరిధిలోని సాయి సన్నిధి ఆలయం వెనుక అరు శ్రీమిత్ర స్థిరాస్తి రంగంలో దిగ్గజ సంస్థలు వారు ఏర్పాటు చేసిన సాయి సన్నిధి పూర్తిస్థాయిలో డీటీసీపీ లే ఔట్‌తో కూడిన ప్లాట్, విల్లాస్, రిసార్ట్స్ లకు సంబందించిన వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాజరైన సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్ తో కలిసి వెంచర్ ను ప్రారంభించి,అరు శ్రీమిత్ర సంస్థ వారికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వెంచర్లు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఏర్పాటు చేసుకోవాలని, పూర్తిస్థాయి లో డీటీసీపీ లే ఔట్‌తో ప్లాట్లను వినియోగదారులకు విక్రయించాలని సూచించారు. పాట్లను కొన్న తర్వాత ఇబ్బందులు పడకూడదని నిర్వాహకులే పూర్తిస్థాయిలో వారికి నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారుఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,పలు సంస్థ వారు,కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని పరామర్శించిన ఎర్నేని శ్రీమాన్





**అక్షరవిజేత కోదాడ.**

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తమ్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఈరోజు హైదరాబాదులోని వారి నివాసంలో కోదాడ మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు కుమారుడు ఎర్నేని శ్రీమన్ తన సతీమణి నిర్మల కుమార్తెతో కలిసి పురుషోత్తమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు..

# దేశానికి మూలపురుషులు, ఆదిహిందువులు దళితులే

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా అధ్యక్షులు శివప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి దళిత మేధావుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు అంటే ఆది హిందువులని,ఈ దేశానికి మూలపురుషులుగా హిందూ ధర్మ రక్షకులుగా వ్యవహారిస్తూ రామాయనాన్ని వాల్మీకి, భగవద్గీతకు సమానమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ దేశప్రజలందరికి ఆదర్శం అని అన్నారు.

బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అలాంటి మహనీయుని చరిత్ర మాసిపోకూడదని అంబేద్కర్ గడిపిన ప్రదేశాలు అన్ని పుణ్యక్షేత్రాలుగా పంచాతీర్థల పేరుతో అంబేద్కర్ పేరును ప్రపంచంలో మరింతగా పేరు తెచ్చే విదంగా ప్రయత్నం చేసిన పార్టీ బిజెపి నరేంద్రమోదీ అని అన్నారు. ఢిల్లీలో ఆ మహనీయుని పేరు మీద 2 ఎకరాలలో 100 కోట్లతో గొప్ప స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి స్థానాన్ని ఒక దళితుడు రాంనాథ్ కోవిద్ కి, ఎస్టి మహిళకు ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు. కానీ నేటి సమాజంలో దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగా చూస్తూ, ఆట వస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్న రాజకీయ పార్టీలను మనం చూస్తున్నాం అని అన్నారు. ఈ దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనకు ప్రసాదిస్తే ఆ రాజ్యాంగం గౌరవం లేకుండా పార్లమెంట్ పైన దాడి చేసినోనికి వత్తాసు పలుకుతూ రాజ్యాంగాన్ని అవహేళన చేసే విదంగా, అంబేద్కర్ ని అపహాస్యం చేసే విదంగా కొన్ని విద్రోహ శక్తులు మనలో ఒకరిగా ఉంటు,ఈ దేశం తిండి తింటూ మన తల్లి భారతదేశన్ని విచ్చిన్నం చేయాలనే కుట్రలు చాలానే జరుగుతున్నాయన్నారు. రాజకీయ నాయకులు కూడా ఈ రోజు దళితులను ఒక పావుల ఆటవస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్నారని దళిత మేధావులంతా గమనించలన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ అని 10 ఏళ్ళు దళితులను అన్యాయం చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీకి దళితులు అంటే ముందు నుండి చిన్న చూపే అన్నారు ఆనాడు అంబేద్కర్ ని ఓడగొట్టిందే కాంగ్రెస్ అన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో 6 గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో తెలంగాణాలో అధికారంలోకి రావడం జరిగిందని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరు మీద దళితులను పచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరు మీద దళితులకు 12 లక్షలు ఏమైనాయి అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జాగా ఉంటే 6 లక్షల ఊసే లేదన్నారు ఇండ్లు లేని దళితన్నలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ తో పాటు మరో మూడు కార్పొరేషన్ ఏర్పాటు అని సంవత్సరానికి 700 కోట్లు అని యావత్ దళిత సమాజాన్ని మోసం చేసిందన్నారు. విద్య జ్యోతి పథకం కింద పది పాస్ అయితే 10వేలు, ఇంటర్ పాస్ అయితే 15 వేలు, డిగ్రీ పాస్ అయితే 25వేలు పీజీ పాస్ అయితే లక్ష రూపాయలు, ఎంఫిల్ పూర్తి చేస్తే 5 లక్షలు అని యావత్ దళిత విద్యార్తులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.దళిత మేధావులు అందరు ఆలోచన చేయాలని ఒక వైపు అంబేద్కర్ మహనీయుని ముసుగులో దేశ విచ్చిన్ననికి, కుట్రలు జరుగుతున్నాయని, ఒకవైపు రాజకీయ నాయకులు దళితులను వర్గాలుగా విభజించి ఆటవస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్నారని దళిత జాతిని చైతన్యం చేయాల్సిన సమయం ఆసన్నం అయిందని రామాయనాన్ని రచించిన వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని, రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని నిజమైన అంబేద్కర్ వారసులుగా ఈ దేశ అదిహిందువులుగా మూలపుషులుగా ఈ దేశాన్ని, హిందూ ధర్మాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషించాలని మేధావుల మౌనం ఈ దేశానికి ప్రమాదకరం అని అన్నారు ఇక్కడ ఉన్న మేధావులు అందరు దేశఐక్యతలో, అభివృద్ధిలో, మన హిందూ ధర్మ రక్షకులుగా నిలపడాలని జాతిని చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఎడ్ల బాలకృష్ణ, సాయినాథ్, కిరణ్, సాయినాథ్, బట్టు రాఘవేంద్ర, మేధావులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్మెట పెద్దమ్మ గుడి పునర్నిర్మానానికి సహాయ సహకారాలు అందిస్తా

**- ప్రాముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి**



**అక్షర విజేత నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో పునః నిర్మాణం చేయనున్న పెద్దమ్మ తల్లి దేవాలయానికి కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అంతకు ముందు ముదిరాజ్ కులస్థులు, మహిళలుమంగళహారతులతో గ్రామం నుంచి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. నర్మెటలో పెద్దమ్మ తల్లి దేవాలయానికి సంబంధించిన ఎస్టిమేషన్ తీసుకోని వస్తే, అందుకు అనుగుణంగా తమ వంతుగానసహకారాన్నిఅందజేస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కుల సంఘంసభ్యులచాలాఐక్యమత్యంగా ఉన్నారని, ఎప్పటికీ ఇలాగే ఐక్యతగా కొనసాగాలని ఆశించారు. నేటి యువకులే రేపటి భావితరాలకు మార్గదర్శకాలని, యువకులు ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన సమితి యువత రాష్ట్ర అధ్యక్షులు అడిగే ప్రశాంత్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గట్టు బాలయ్య,సభ్యులు లక్ష్మయ్య, అప్పల శేఖర్ యాదవ్ రాములు బాలయ్య రాజు శీను రమేష్ సురేష్ అశోక్ శ్రీకాంత్ కనకయ్య లక్ష్మణ్ పరశురాములు గణేష్ రాజు ఆలయ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి బాలరాజ్ ఉపాధ్యక్షులు మహేష్ సభ్యులు రాజు నరేష్ స్వామి భాను స్వామి కనకయ్య బాబు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

## ఏడుపాయల వనదుర్గను దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్





**అక్షరవిజేత, పాపన్నపేట**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాతను ఆదివారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి చంద్రశేఖర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుపాయల ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు స్వాగతం పలికారు. ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి వనదుర్గామాత, దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కూష్మాండ దేవి అలంకారంలో ఉన్న వన దుర్గామాతకు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో చంద్రశేఖర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులున్నారు.

# కుల బహిష్కరణకు పలువురు ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
మోస్రా గ్రామానికి చెందిన పలువురు గౌడ కులస్తులు కుల బహిష్కరణ కు ప్రోత్సహిస్తున్నారని, పంజాల మల్లికార్జున గౌడ్, బొజ్జ శేఖర్ గౌడ్, బొజ్జ బాలరాజు గౌడ్, ఏ రాజేశ్వర్ గౌడ్, పంజాల స్వామి గౌడ్, పంజాల మహేష్ గౌడ్ అన్నారు. గౌడ కులస్తుల సంబంధించిన కల్లు దుకాణాలలో తాము ఉండవద్దంటున్నారని అదివారం బోధన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు మోస్రా గౌడ కులస్తులు వ్యక్తిగతంగా కక్ష గట్టారని గత 50, 60 సంవత్సరాలుగా మా తాతలు, తండ్రులు, మొము పుట్టి పెరిగినటువంటి మోస్రా గ్రామానికి చెందిన గౌడ కుల సంఘ సభ్యులలో మొత్తం 76 కుటుంబాలలో నుండే ట్యాపర్, నాన్ ట్యాపర్ గా విభజించి ప్రతి యేటా కల్లు మామూల నడుపుచున్నామని, గత 2 సంవత్సరాలుగా కుల సంఘంలో కొత్తగా ఏర్పడినటువంటి కుల పెద్దలు కొందరు మునుపెన్నడు లేని విధంగా వారికి వారే నచ్చిన నియమనిబంధనలు పెట్టుకుంటు, మిగితా గౌడ కుటుంబాలలో, గౌడ సంఘంలో వారు తీసుకునే నిర్ణయాల వలన, అందరిని ఇబ్బందులకు గురి చేస్తు, బౌతిక పరమై దాడులకు దిగుతు, మిగిత సభ్యులందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరా కాలంగా వారు తీసుకునే నిర్ణయాలపట్ల తప్పని వారించినందుకు 12 కుటుంబ సభ్యుల పైన వ్యక్తిగతంగా కక్ష గట్టారు అని, బ్రతుకు దెరువు కోసం



నిజామాబాద్, పరిసర గ్రామమల్లో పనిచేసుకుంటున్నామన్నారు. గ్రామంలో జరిగే గౌడ కుల సంఘంలో జరిగేటువంటి ప్రతి మంచి చెడు వెళ్తున్న మాపై వ్యక్తిగతంగా కక్షతో దుర్భాషలాడుతు, బెదిరింపు చర్యలకు పాల్పడుతు, కేసులు చేయిస్తామని, బెదిరిస్తు, భయభ్రాంతులకు గురి చేస్తు బ్రతుకు దెరువు కోసం ఎక్కడికి వెళ్లకుండా గ్రామంలోనే ఉండి హుకుం జారీ చేస్తూ కుల బహిష్కరణ కు ప్రోత్సాహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

# దసరా బతుకమ్మ పండుగలకు డిజెను అనుమతించాలి

## - పీసీసీ అధ్యక్షుడి సూచనలతో సిపి ని కలిసిన మానాల మోహన్ రెడ్డి

**కబురు న్యూస్, నిజామాబాద్ అక్టోబర్ 6 :**
దసరా, బతుకమ్మ పండుగలకు డిజె ను అనుమతించాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదివారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ను కలిసి విన్నవించారు. జిల్లా డీజే అసోసియేషన్ సభ్యులు, హెూటల్ యజనులు, వ్యాపారస్తులు కలిసి దసరా, బతుకమ్మ పండుగ రోజున పోలీసులు డీజే కు అనుమతి ఇవ్వడం లేదని,వ్యాపారస్తులకు 10 గంటలకే దుకాణాలు బంద్ చేయడంతో కష్టంగా ఉందని కావున ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని కోరగా మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. వెంటనే మహేష్ కుమార్ గౌడ్ సిపి కి ఫోన్ చేసి వారి సమస్యను విన్నవించారు. ఆదివారం డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సిపి కల్మేశ్వర్ ని కలిసి బతుకమ్మ, దసరా పండుగ రోజున ప్రజల సంతోషం మేరకు, డిజే యాజమానుల జీవన ఆధారం డీజే లు నడపడం కావున వారి అవసరం కొరకు తక్కువ సౌండ్ తో పండుగలకు డీజే కు అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా దసరా, బతుకమ్మ పండుగలు అయిపోయే వరకు వ్యాపారస్తులకు సమయం పెంచాలని కోరారు. వీటిపైన సిపి సానుకూలంగా స్పందించారని మానాల




మోహన్ రెడ్డి తెలిపారు. సీపి కలిసిన వారిలో మానాల మోహన్ రెడ్డి తో పాటు కార్పొరేటర్ ఖుద్దూస్, నిజామాబాద్ జిల్లా డీజీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల

# ధరలను వెంటనే తగ్గించాలి

## - సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

**అక్షర విజేత, కొమురవెల్లి**
కొమురవెల్లి మండలంలోని పోసానిపల్లి శాఖా మహాసభ సత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మాసభలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో ప్రజలు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నా పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్నాడని ఆయన విమర్శించారు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గియకుండా ఆయిల్ కంపెనీ లకు కోట్లాది రూపాయలు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ వివరిస్తుందని ఆయన అన్నారు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి ఆకాశం అంటుతున్న వాటి ఊసే ఎత్తకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వివరిస్తుందని దీనితో పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా పేదలపై భారాలు మోపుతూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నా రని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో



పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులకు ఇప్పటివరకు రైతుబంధు వేయలే దని ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోసానిపల్లి గ్రామంలో రోడ్డు వెంబడి డ్రైనేజ్ నిర్మాణం లేకపో వడంతో ఇండ్లలో కి వరద నీరు వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని వీధిలైట్లు వేయాలని మహాసభ డిమాండ్ చేసింది. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా సోకం ప్రశాంత్ బాబును శాఖ కార్యదర్శిగా ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల నాయకులు భక్కిల్లి బాలకి షన్, నరేందర్ స్వామి, పూస మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారి ఆలయం లో

# సామూహిక కుంకుమార్చన





**అక్షర విజేత ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శరన్నవరాత్రి ఉత్సవములు ఉత్సాహంగా ఆలయ అధికారులు నిర్వహించారు. ఆదివారం ఉదయం 5 గంటలకు నిత్య పూజ,10 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం లో సామూహిక కుంకుమార్చన,11 గంటలకు నవగ్రహ హెూమం జరిపించారు. 80మంది మహిళలు కుంకుమార్చన లో పాల్గొన్నారు. నేడు అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్త మహా జనులకు సుమారు 500 మందికి అన్నదాన వితరణ గావించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ పర్యవేక్షకురాలు కే విజయ కుమారి,ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**అక్షర విజేత నందిపేట్**



డొంకేశ్వర్ మండలం నూత్ పల్లి గ్రామానికి చెందిన తోకల గంగాధర్ (50) చేపల వేటకు ఎస్సారెస్పీకి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. ప్రతిరోజు మాదిరిగానే చేపలు పట్టడానికి నూత్ పల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పి ప్రాజెక్టుకు వెళ్లిన గంగాధర్ నీట మునిగి మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు కన్నీంటిపర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలపారు.

## హార్వెస్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించిన పోలీసులు

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్ పెల్లి మండలంలో గల గ్రామ రోడ్డు మార్గమధ్యంలో హార్వెస్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల బైక్ పై ఎదురుగా వస్తున్న కమ్మర్పల్లి మండల చింత గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కమ్మర్పల్లి మండల ఎస్సైఅనిల్ కుమార్ వెంటనే సంఘటనకి చేరుకొని, మృతి చెందిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన హార్వెస్టర్ డ్రైవర్ ఆగు కిరణ్ కుమార్ దాసును అరెస్టు చేశారు. భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ సంఘటన స్థలన్ని సందర్శించారు. దీంతో ప్రమాదానికి గురి చేయడమే కాకుండా ఒక వ్యక్తి మరణానికి కారణమైన హార్వెస్టర్ డ్రైవర్ కిరణ్ కుమార్ దాస్ పై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు భీంగల్ సి.ఐ.విక్రం తెలిపారు. మృతి చెందిన చింత గణేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఏడు నెలల పసికందు విక్రయం

- పలువురుపై కేసు నమోదు చేసిన ఆర్మూర్ పోలీసులు..



**అక్షర విజేత, మోర్తాడ్ :**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన అంగెటి లక్ష్మి, పోశెట్టి జన్మించిన ఏడు నెలల పసికందును వారం రోజుల క్రితం పెర్కిట్ గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్, అభిబీలకు విక్రయించినట్లు సమాచారం. ఈ విషయం చిలికి చిలికి గాలి వాన గా మారిఅంగన్వాడి కార్యకర్తలకు,పోలీసులకు తెలియడంతో, ఆర్మూర్ ఎస్సై, గంగాధర్ పాటు పోలీసులు రంగంలోకి దిగి ఏడు నెలల పసికందు విక్రయం పై ఆరా తీశారు. పెరికిటికి చెందిన షేక్ మహమ్మద్ గౌస్, షేక్ అభిబిలకు పిల్లలు కలగకపోవడంతో ఏడు నెలల పసికందును కొనుగోలు చేసినట్లు తెలిసింది. రంగంలోకి పోలీసులు రంగ ప్రవేశం చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయడంతో పసి కందు విక్రయం వెలుగు చూసింది. దీంతో పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు కలిసి ఏడు నెలల పసికందును జిల్లా కేంద్రంలో గల ఐసిడిఎస్ అధికారుల ఆర్మూర్ పోలీసులు అప్పగించారు. పసికందును విక్రయించిన, పసి కందును కొనుగోలు చేసిన కేసు నమోదు చేసినట్లు ఆర్మూర్ ఎస్సై, గంగాధర్ తెలిపారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి





**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం భీంగల్, వేల్పూర్ మండలాల్లో ఆదివారం పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరమర్శించారు. వేల్పూర్ మండల కేంద్రంలో ఈనాడు జర్నలిస్ట్ తండ్రి పోషన్న మరణించడంతో వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. రామ న్నపేట్ గ్రామానికి చెందిన వాళ్ళ అమ్మ మృతి చెందడంతో వాళ్ల కుటుంబాన్ని పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన రత్నం వాళ్ల అత్తమ్మ చనిపోవడంతో వారి కుటుంబాన్ని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి, పరామర్శించారు. భీంగల్ మండలంలోని రహత్ నగర్ గ్రామానికి చెందిన బొండ్ల సుదర్శన్ చనిపోవడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన గంగాధర్ దుబాయిలో హార్ట్ ఎటాక్ తో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుదర్శన్ నగర్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ వాళ్ళ నాన్న సీతారాం నాయక్ వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. జాగిర్యాల్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ వాళ్ళ నానమ్మ గంగుబాయి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రావిరాల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను : అందెల

- బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్







**అక్షర విజేత మహేశ్వరం**
మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల గ్రామంలో 402 మరియు 403 బూత్ లలో స్థానిక కౌన్సిలర్ మరియు శక్తి కేంద్రం ఇంచార్జ్ శివకుమార్ గౌడ్,ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు. అనంతరం శ్రీరాములు యాదవ్, మాట్లాడుతూ రావిరాల గ్రామంలో 2018 సంవత్సరంలో జరిగినటువంటి ఎమ్మెల్యే ఎలక్షన్లప్పటినుండి నేటి 2024 పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రతి ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణమైన మెజారిటీ ఇచ్చినందుకు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని వారందరినీ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా సభ్యత్వ నమోదు ద్వారా చేర్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బూత్ అధ్యక్షులు లింగం రాజ్ కుమార్, ఉప్పునూతల యాదగిరి, గున్నాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాంగంలో చట్టబద్ధత, రిజర్వేషన్లు కల్పించిన పార్టీకే బీ.సీల మద్దతు





**అక్షర విజేత, మోర్తాడ్ :**
కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగిన బీ.సీ.లకు,దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాలలో రాష్ట్రవ్యాప్తంగా, కుల గణన సర్వే జరిపి, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలో చట్టబద్ధత కల్పించి, జనాభా ప్రతిపాదికన 48 నుండి 55 వరకు రిజర్వేషన్లు కల్పించిన పార్టీకే తమ బిసిల మద్దతు లభిస్తుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘంవ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అబ్బ గోని అశోక్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజాంబాద్ జిల్లా వర్ధ%శీ% అధ్యక్షులు రాస శ్యామ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు అన్న గౌడ్ నారా గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూరి నీల దశరథులు అన్నారు. ఆదివారం రోజున బాల్కొండ మండల కేంద్రంలో గల సహస్ర ఫంక్షన్ హాలులో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భారీ సమావేశం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గం అధ్యక్షులు బండి మల్లేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సభకు పలువురు రాష్ట్ర, జిల్లా బీసీ సంక్షేమ నాయకులు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే, పేరియర్, పలువురు ఎందరో మహానుభావులు బీసీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. దేశంలో అత్యధిక జనాభా కలిగినబీసీలకు చట్టబద్ధత, కుల గణన సర్వే జరిపి, బీసీలకు చట్టబద్ధత కల్పించి రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రధాని హామీ ఇచ్చి, ఇప్పటివరకు, ఆర్ఎస్ఎస్ కు భయపడి ప్రధాని పదవి ఎక్కడ పోతుందోనని భయపడి అమలు చేయలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ సైతం బీసీలకు సైతం కుల గణన జరిపి, రిజర్వేషన్లు కల్పిస్తామని, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీలను నియమించక బీసీలను మోసం చేసిన మాజీ సీఎం కేసీఆర్ అని వారు ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంజయ్ అనే బీసీకి అధ్యక్ష పదవి ఇచ్చినట్లే ఇచ్చి, ఎన్నికల్లో అతను తొలగించడం వల్ల, కిషన్ రెడ్డిని నియమించడం వల్ల బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయింది అన్నారు. బిజెపికి ఇప్పటికైనా బిజెపిపార్టీకి, ప్రధాని మోడీకి, బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, దేశంలో రాష్ట్రపతిగా ఇంతవరకు బీసీలను ఎందుకు నియమించలేదని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలోబిజెపి పార్టీ అధ్యక్షులుగా ఈటెల రాజేందర్ ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్లో అర్గుల్ రాజారామ్, డి. శ్రీనివాస్, పార్లమెంటులో మధుయాస్ కి గౌడ్,బాల్కొండమాజీ ఎమ్మెల్యేఈర రాత్రి అనిల్ కు, ఎంతోమంది బీసీలకు ప్రాధాన్యత నిచ్చిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి, బీసీలకు రిజర్వేషన్లలో చట్టబద్ధత కల్పించకపోవడం పట్ల కాంగ్రెస్ అధికారం కోల్పోయిం దన్నారు. బీసీలవల్లే పలు రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, పలువురు మేధావులు ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ రాహుల్ గాంధీకి,పలువురు మేధావులు, బీసీలను విస్మరించడం వల్లే కాంగ్రెస్ అధోగతి పాలవుతుందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాలలో ప్రాధాన్యత ఇచ్చి వారిని గుర్తించి, దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాలలో కుల గణన నిర్వహించి రాజ్యాంగ చట్టబద్ధత కల్పించి, బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని మేధావులు విన్నవించడంతో, రాహుల్ గాంధీ సైతం బీసీల హక్కులకై పార్లమెంటులో పోరాడుతున్నారని వారన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి బీసీలకుల గణన సర్వే నిర్వహించి,స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలన్నారు. అంతేకాకుండా బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రధాని మోడీ మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించినప్పటికీ, అందులో బీసీమహిళలను చేర్చకుండా, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసం చేశారని వారు ఆరోపించారు. ఇది ఏమిటని ప్రధాని మోడీని అడిగితే, మళ్లీ సవరించి చేరుస్తామనిప్రధాని మోడీ పేర్కొనడం పట్ల పలు అనుమానాలు బీసీలు వ్యక్తం చేస్తున్నారని వారు ఆరోపించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 10% ఉన్న అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించడం, బీసీలను అనుగదొక్కడమేనని వారు ఆరోపించారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగాబీసీలకు జనాభా ప్రతిపాదికన కులగనన సర్వే జరిపి, రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత రాజ్యాంగపరంగా మా మద్దతు ఇస్తామని బీసీ నాయకులుహెచ్చరించారు. బీసీల రిజర్వేషన్లపై,కుల గణన సర్వేపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల హక్కుల నిరంతరం ఉద్యమాలను కొనసాగిస్తామని వారు తెలిపారు. నవంబర్ నెలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బిసి ఆందోళనకు, అన్ని గ్రామాల నుండి, బీసీ నాయకులు, మహిళలుఅధికసంఖ్యలో తరలివచ్చి బీసీల సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లాకు చెందిన అన్ని గ్రామాల బీసీ నాయకులు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. బాల్కొండ లో జరిగిన బి.సి.సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభకు టిడిపి జిల్లా పార్లమెంట్ సభ్యులు ం యాదగౌడ్ విచ్చేసి బీసీలకు మద్దతు పలికారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన బిసి నాయకులు,మహిళలు,కార్యకర్తలు, బి.సి. జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ వల్ల బీసీలకుఉద్యోగులకు, విద్యకు,

# అన్ని రంగాలలో అన్యాయం చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే





**అక్షర విజేత, మోర్తాడ్ :**

డిక్లరేషన్ లో భాగంగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కులగనణ చేపట్టి బీసీ జనాభా తమాషా ప్రకారం నిర్వహించి బీసీలకు వారికి రావాల్సిన వాటా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాద గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మద్దతు తెలిపి డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూ ఎస్ కింద మెడికల్ సీట్లలో అగ్రవర్ణాలకు కేటాయించాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పై విమర్శించారు. బీసీ లు అందరూ ఒకే తాటిపై రావాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా ఉద్యమాల గడ్డానికి తెలియజేశారు. సావిత్రిబాయి పూలే నిజామాబాద్ జిల్లాలో జన్మించిందని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలో పెద్ద పెద్ద రాజకీయ బీసీ నాయకులు అన్ని ప్రధాన పార్టీలను ముఖ్యభూమికను పోషించారని తెలియజేశారు. ఈ యొక్క సభ లొ అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొన్నారని రానున్న రోజులలో బీసీలు అత్యున్న త స్థానం పోషిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం.పీ.పి మోతె రామ గౌడ్, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు దేగం యాదగౌడ్, రాం పూర్ రామ్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి,, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జగడం వెంకన్న, తెలంగా ణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు అన్నగౌడు నారా గౌడ్, ప్రెసిడెంట్ లు రాస శ్యామ్, సుభాష్ గౌడ్, ఉపాధ్యక్షులు భూస మహేష్, సూరి నీడ దశరథ్, కొప్పు రాజేందర్ , ఆరే గంగాధర్, బండి మల్లేష్ యాదవ్, కొయ్యాడ నరసింహులు గౌడ్, శ్రీరామ్ గౌడ్, కపిల్ పవర్, సతీష్ యాదవ్, గోపిరాం, సత్యగౌడ్, పాల్గొన్నారు.

## దసరా పండుగకు పేదలకు దుస్తులు పంపిణీ చేసిన ఈసి శేఖర్ గౌడ్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసి శేఖర్ గౌడ్ (మామ) రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో తన వ్యవసాయ క్షేత్రంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మహిళలకు చీరలు వృద్దులకు పంచలు, దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఈసి శేఖర్ గౌడ్ (మామ) నీరు పేద ప్రజలకు ఆపద్బాంధవుడు అని అన్నారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తూ తన దగ్గరకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన నేనున్నాను అంటూ అర్ధరాత్రి అయినా ప్రజల దగ్గరికి వెళ్లే గొప్ప మనసున్న మహారాజు ఈసీ శేఖర్ గౌడ్ (మామ), ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక బీసీ నేతగా మంచి పేరున్న వ్యక్తి గొప్పనాయకుడు ఇలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తగిన ప్రాధాన్యత ఇచ్చి నామినేట్ పదవి ఇవ్వాలని మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాండాల శంకరయ్య గౌడ్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ దేవా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె సాయిబాబాగౌడ్, కొంకణి మురళి, నేనవాత్ శ్రీనివాస్ నాయక్, కొట్టం సత్యం యాదవ్ తంబాల కృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యఅతిథిగా ఆహ్వానం



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండలో దేవిశరన్న నవరాత్రుల మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ వాసవిమాత దేవాలయ నిర్వాహకులు ఆదివారం ఆహ్వానం అందజేశారు. అనంతరం వాసవి దేవాలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు, మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నరసింహకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చీదెల్లా వెంకటేశ్వర్లు, ప్రభాకర్ సుబ్బారావు, కొండయ్య, బుచ్చయ్య, భద్రయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

## నవాబుపేట లో రేణుక ఎల్లమ్మ గుడిలో చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్




**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గూడిలో దొంగతనం జరిగింది.గుర్తు తెలియని దొంగలు శనివారం రాత్రి గుడి ప్రధాన ధర్వజ తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు.రోజు లాగే ఆలయ ఆవరణలో చెత్త ఊడ్చి నీళ్లు చల్లడానికి పని చేసి వెళ్లే ఇదే గ్రామానికి చెందిన వరుకోలు సమ్మయ్య ఆదివారం ఉదయం 5 గంటలకు వచ్చే సరికి ఆలయంలో ఇనుప చువ్వల తలుపు తాళం తీసి ఉండడం గమనించి గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని మల్లేశంకు,సంఘ సభ్యులకు తెలిపాడు,వారు వెంటనే ఆలయం వద్దకు వచ్చి పోలీసులకు సమాచారం అందించగా,పోలీసులు వచ్చి పరిశీలించారు, క్లూస్ టీమ్ వచ్చి సంఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు.దొంగలు ఎత్తుకెళ్లిన ఆభరణాలు బంగారువి రెండు ముక్కుపుడకలు,పుస్తె, మట్టెలు, వెండి కళ్ళు,భక్తులు సమర్పించిన వెండి కళ్ళు 60 వరకు ఉంటాయని అంచనా,మొత్తం ఆభరణాల విలువ దాదాపు లక్షా యాభైవేల రూపాయలు ఉంటుందని గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని మల్లేశం తెలిపారు. దొంగతనంకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సంగెం గ్రామంలో కట్ట మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజి జెడ్పి చైర్ పర్సన్ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:**

మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఆదివారం కట్టమైసమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేశంపేట మండల మాజి జడ్పీ చైర్ పర్సన్,తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ,,,గ్రామ దేవతలు గ్రామానికి మూలస్తంభాలలాంటివారని,పొలిమేరలో ఉండి గ్రామాలను,ప్రజలను ఎల్లప్పుడూ కాపాడుతూ ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,గ్రామస్తులు,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు...

## దేవరకొండ మహిళా వృద్ధుల ఆశ్రమంనకు కుమారుడి జ్ఞాపకార్థం మైక్ సెట్ అందజేత...





**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంనకు శ్రీమతి పడమటి శాంతకుమారి పెన్షనర్స్ సంఘం ఉపాధ్యక్షురాలు తన కుమారుడు కీ. శే. జావిద్ హుస్సేన్ పుట్టినరోజు జ్ఞాపకార్థం మైక్ సెట్ ఆశ్రమం అధ్యక్షురాలు శ్రీమతి మాదిరెడ్డి సంధ్యారెడ్డి గారికి అందజేసి, మాతలకు పండ్లు అందజేసినారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కోశాధికారి పంగునూరు లింగయ్యలు నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు. కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ శాంత కుమారి తన కుమారుడు, భర్త జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం బీదలకు, ఆశ్రమములకు అవసరాలు తెలుసుకొని సహాయం అందజేయడం వారి దానగుణముకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం బాద్యులు, ఆశ్రమం కార్యవర్గం సభ్యులు పాలుగోన్నారు.

## చింతపల్లి మండల కేంద్రంలో సాయి సన్నిధి వెంచర్ని ప్రారంభించిన సిని హీరో శ్రీకాంత్...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండనియోజకవర్గంలోని చింతపల్లి మండలంలో సాయి సన్నిధి వెంచర్ ని సిని హీరో శ్రీకాంత్, తరుణ్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొన్నారు. శ్రీమిత్రా టౌన్షిప్ రిలేటర్స్ ఎల్ ఎల్ పి గ్రూప్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. మేనేజంగ్ డైరెక్టర్ శైలందర్,ఉజ్జిని విద్యసాగర రావు,బొడ్డు గోపాల్ గౌడ్,వింజామురి రవి,అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చక్కటి ప్రదర్శనతో ముందుకెళ్లాలి

### - మాజీ ఎంపీటీసీ గౌతమి...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండ మండలం మైనంపల్లిలో కోలాటం నేర్చుకున్న మహిళలకు మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ ఆదివారం చీరలు బహుకరించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు వారికి చీరలను అందించినట్లు తెలిపారు. కోలాటం ప్రదర్శనలో మహిళలు చక్కటి ప్రతిభతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలు కాదు..
# రాజకీయ ప్రయోజనాలే బిఆర్ఎస్‌కు ముఖ్యం

**అక్షర విజేత మహేశ్వరం**

బిఆర్ఎస్ కు రాజకీయ ప్రయోజనాలే తప్ప రైతుల ప్రయోజనాలు కాదు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,సయ్యద్ అజీజ్, ఎగ్గిడి క్రిష్ణ, సభావట్ గణేష్ నాయక్, ఏకుల మహేందర్, కురుమ,ఉండల బాబురావు,ఎగిరి శెట్టి, నర్సంహ, అన్నారు. ఆదివారం కందుకూరు మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని.. మరో 20 లక్షల మందికి ఆర్థిక వెసులుబాటు చూసుకుంటూ రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలుపుతున్నా.. రుణమాఫీపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పష్టమైన వివరాలు తెలియ చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు రైతులను గందరగోళ పరచి రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారరైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నవారి సంఖ్య 42 లక్షలు కాగా 22,37,848 మాఫీ కాగా మిగతా 20 లక్షల మందికి రుణమాఫీ చేస్తాం అని చెపుతున్నా రుణ మాఫీ పథకం పూర్తి అయ్యిందని ప్రభుత్వం ప్రకటించింది అని బిఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెప్పి ప్రజలను తప్పుతోవా పట్టిస్తున్నారు వారు మండి పడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకరానికి ఐదు వేల రూపాయలు రైతుబంధు ఇచ్చి..ఐదు పథకాలను బొందపెట్టిందరుణమాఫీ బంద్,ఉచిత ఎరువులు బంద్, పంట నష్టపరిహారం బంద్, మద్దతు ధర బంద్, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీలు బంద్ చేసింది అని బిఆర్ఎస్ పాలనలో ఐదేండ్లలో 3055 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని ఆత్మహత్యల్లో దేశంలోనే మూడవ స్థానంలో తెలంగాణ వుండేది అని అన్నారు. ధరణితో... రైతన్నల ఇబ్బందులు పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ధరణి వల్ల ఎటువంటి సమస్యలను పరిష్కరించకపోగా మరిన్ని కొత్త సమస్యలను నేటికీ సృష్టిస్తూనే ఉంది. కొత్త చిక్కులతో రైతులు చెప్పులు అరిగేలా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉండేలా బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణీనీ ఏర్పాటు చేసింది అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం సుమారు 5 లక్షల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉండి. మరో 8.50 లక్షల సాదా బైనామా దరఖాస్తుల స్థితి అదే అని ఈ భూసమస్యలకు పరిష్కారం చెప్పే నాథుడే లేకుండా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు.రైతన్నల ఈ గోసకు ముమ్మాటికి బిఆర్ఎస్ అసమర్థ విధానాలే కారణం అని వారు అన్నారు.కేటీఆర్ అధికారం పోయాక కందుకూరు గుర్తుకు వచ్చిందా.. అని వారు ప్రశ్నించారుమీరు అధికారంలో ఉండగా కందుకూరు మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టలేదే అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు పార్మ కంపనీల కోసం కందుకూరు మండల రైతుల భూములు సుమారుగా 50 లక్షలకు పైగా ధర పలుకుతుంటే కేవలం కొందరికి7, కొందరికి 10, ఇంకొందరికి 12 లక్షల పరిహారం ఇచ్చి బలవంతంగా రైతుల భూములు తీసుకుంది. మీరు కారా మీకు తెలియదా. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు అని పది సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు అనేక మార్లు అగ్రికల్చర్, కంజర్ వేషన్ జోన్లు ఎత్తివేసి ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయమని మొర పెట్టుకున్నా ఎందుకు ఎత్తివైయలేక పోయారు. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు.శివన్న సాగర్ నుండి కందుకూరు మండలం మహేశ్వరం మండలాల్లోని చెరువులు నింపుతామంటిరి ఎక్కడ పాయే శివన్న సాగర్ నీళ్ళు అప్పుడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కందుకూరు మండలం లో వందలాది మందికి లక్ష రూపాయల రుణ మాఫీ జరగలేదని. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు కందుకూరుకు డిగ్రీ కళాశాల ఇవ్వకపోగా వున్న రెండు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు రద్దు చేసినప్పుడు గుర్తకు రాలేదా కందుకూరు.తొమ్మిది సంవత్సరాలు అధికారంలో కొనాసాగి తీరా ఎన్నికలలో లబ్ధి పొందడాని ఎన్నికలు జరగబోయే ముందు కందుకూరుకు మెట్రో రైలు వేయాలని, వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రత్యేక నిధులు ఇవ్వాలని అప్పుడు వచ్చిందా కందుకూరు మండలం మీద అభిమానం.మీరు ఎన్నికల ముందు శిలా పలకలు వేసి ఓటర్లను మభ్యపెడితే అది అభివృద్ధి,కందుకూరు ప్రాంతానికి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే అది అరాచకమా.. అని ప్రశ్నించారు.మూసి నిర్వాసితుల గురించి మాట్లాడుతున్న మీరు దయ్యాలు వేదాలు వెల్లించి నట్టుగా వుంది.మీకు నచ్చిన ప్రాంతాల్లో ప్రాజెక్టులు కట్టి వందలాది గ్రామాలను నేలమట్టం చేసి పరిహారం కూడా ఇవ్వకుండా వేలాది మంది ప్రజలను దిక్కులేని వాళ్లను చేసిన దుర్మార్గులు మీరు నేడు మొసలి కన్నీరు కార్చితే జనాలు మిమ్మల్ని నమ్ముతరా..ఫాక్స్ కాన్ కంపెనీ కి వెల్లి రేవంత్ ఏం చేస్తారు అని అంటున్న కేటీఆర్.రేవెంత్ రెడ్డి వెల్లి కంపెనీ కొనసాగడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను ఈ ప్రాంత ప్రజలకు తెలియజేస్తాడు అని అన్నారుకందుకూరు లో మీరు చేసే లొల్లి ప్రపంచానికి తెలియకుండా ఫాక్స్ కాన్ కంపెనీకి రేవంత్ వస్తున్నారని అంటున్నరు కదా కందుకూరు లో



మీరు చేసిన లోల్లి దొంగే,దొంగ అన్నట్లుగా వుందికనీస మద్దతు ధర కు అదనంగా వరికి 500 రూపాయలు ఇస్తా అని చెప్పి మోసం చేస్తున్నారు అని అంటున్న కేటిఅర్,సన్న వడ్లకు క్వింటాకు ?500 బోనస్...ఈ సీజన్ నుంచే ఎంఎస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు ?500 బోనస్ 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని..ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.సన్న వడ్ల సేకరణలో గోల్మాల్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు అని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, చెప్పినా రైతులను తిక మక పెట్టి రాజకీయంగా ఉసిగొల్పి లబ్ధి పొందాలని చూస్తున్న కేటీఆర్ అని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్రెడ్డి,మోసం చేస్తున్నారు అని అంటున్న కేటీఆర్ మోసానికి బ్రాండ్ అంబాసిడర్ బిఅర్ఎస్ అని దేశానికి తెలుసు అని వారు అన్నారుపండగ.. పండగ మాదిరిగా లేకుండా చేశార అని అంటున్న కేటీఆర్.అవును నిజమే చీరలమీద కమీషన్ పాయే బతుకమ్మ పేరుతో ఆటలు లేక పాయే.ఇందిరమ్మ ఇళ్లు కడతా అంటే ఓట్లు చేశారు .. కులగొడతా అంటే ఓట్లు వేయలేదు అని అంటున్న కేటీఆర్,ఎన్నకల సందర్భంగా మీరు అల్లుడు,బిడ్డ వస్తే ఏడ పడ కుంటరు అగ్గిపెట్టె లాంటి ఇంట్లో ఎట్ల సంసారము అని మాయ మాటలు చెప్పి వోట్లు వేయించుకొని మోసం చేసింది ఎవరు. మురికి కూపం నుండి అందమైన రెండుపడకల గదులు ఇస్తామంటే అడ్డుతగులతుంది ఎవరు. మీరు కాదా అని అన్నారు.ఆరు గ్యారంటీల హామీలు కు పైసలు లేవు.. కానీ మూసీ సుందరీకరణ చేస్తారట అని అంటున్న కేటీఆర్.ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాని అదో గతి పాలు చేసినా ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేస్తూ పర్యావరణ పరిరక్షణ కు పాటు పడుతూ సుందరీకరణకు కృషి చేయడాన్ని బిఅర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు.మూసీ సుందరీకరణ తో కమీషన్లు కొట్టేయాలని చూస్తున్నారు అని అంటున్న కేటీఆర్,కాళేశ్వరం, ధళిత బందు, బీసి బందు ఇలా ప్రతి పథకం కదేదు బిఅర్ఎస్ ప్రభుత్వానికి కమీషన్లకు అనర్హము. అని వారు అన్నారుపథకాలు అమలు చేస్తే.. కమీషన్ రాదు.. అందుకే మూసీ అంటున్నారు అని అంటున్న కేటీఆర్,కమీషన్ల కోసమే ప్రభుత్వ పథకాలు అనే విషయం కెసిఅర్ ప్రభుత్వానికి తెలిసినంత దేశంలో ఇంకే ప్రభుత్వానికి తెలియదు.కాంగ్రెస్ నేతలు గ్రామాలకు తిరగలేని పరిస్థితి వచ్చేది అంటున్న కేటిఆర్,మీకు (బిఅర్ఎస్) జరగబోయే సంఘటలను పరిస్థితిని కాంగ్రెస్ నాయకులకు అంటగట్టడం ఎంత వరకు సమంజసం. అని వారు అన్నారు. ధన్యవాదములుతో తమ విశ్వసనీయదాసర్లపల్లి లో కెసిఅర్ ఫార్మ్ హౌస్ ఉండేది.ఇప్పుడు జన్వాడ ఎప్టిఎల్ లో కేటీఆర్ పామ్ హౌస్దసర్లపల్లిలో పొప్పాయి పండిచ్చేవాళ్ళు.కందుకూరు అంటే నాకు ప్రత్యేక అభిమానం.అందుకే ఒక్క డబుల్ బెడ్ రూమ్ రాలేదు. అగ్రికల్చర్ జోన్ పోలేదు, రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు రాలేదు. శివన్న సాగర్ 5 టియంసీల నీల్లు రాలేదు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాక పోగా వున్న రెండు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు రద్దు.రైతుల సంఘటితం అయితే పెద్ద పెద్ద వాళ్ళే కతం అయ్యారు.చిన్నవారైనా తమరికి కూడా మొన్నటి ఎన్నికలలో కతం చేసారు కదా,బిఅర్ఎస్) కందుకూరు రైతు ధర్నా స్ఫూర్తితో ప్రతి పల్లెలో ఆందోళనకు సిద్ధం కావాలి.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారా కందుకూరు మండలలో జరిగే అభివృద్ధి రాష్ట్రంలో ప్రతి పల్లేలో జరగాలి.

# భారతీయ శిక్షాస్మృతి గురించి తెలుసుకుందాం

## - అక్టోబర్ 6-ఇండియన్ పీనల్ కోడ్ మొదలైన రోజు

**అక్షర విజేత ముదిగొండ:-**

భారతదేశంలో నేరాలు చేసిన వారికి న్యాయస్థానాలలో భారత ప్రభుత్వ ధర్మశాస్త్రం (ఇండియన్ పీనల్ కోడ్ )అనుసరించే శిక్ష వేస్తారు. ఇది 1860అక్టోబర్ 6న ప్రారంభం అయింది.మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, లార్డ్ మెకాలే ఛైర్మన్ గాఉన్న మొదటి లా కమిషన్ అజమాయిషిలో జరిగింది.లార్డ్ మెకాలే నాటి ఫ్రెంచి పీనల్ కోడ్, లివింగ్స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, మన ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తుప్రతి' ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతిని, యాజ్ఞవల్క్య స్మృతిని , నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాలకంటే, నాటి భారత దేశ మత, సాంఘిక , సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. 1860 నాటి ఇండియన్ పీనల్ కోడ్చిత్తుప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయశాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ని యధాతథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు పాకిస్తాన్ పీనల్ కోడ్ (పి.పి.సి) బంగ్లాదేశ్ కూడా బంగ్లాదేస్ పీనల్ కోడ్ పేరుతో అమలు చేసింది.బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్),మలేసియా, సింగపూర్, బ్రూనై దేశాలు కూడా మనఇండియన్ పీనల్ కోడ్ ని యధాతథంగా (మక్కికి, మక్కి) అమలు చేస్తున్నాయి. లార్డ్ మెకాలే తయారుచేసిన 'చిత్తుప్రతి' ని, నాటి కలకత్తా సుప్రీమ్ కోర్టు ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీలించి, పరీక్షించారదు. వారి పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 6 అక్టోబర్ 1860 నాడు చట్టసభ ఆమోదం పొందింది.ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా,1860 సంవత్సరం వరకూ అది వెలుగుచూడలేదు.1830 కి ముందు, భారత దేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్ లలో (బొంబాయి, కలకత్తా, మద్రాసు ) అమలు జరిగేది.2003 సంవత్సరములో మార్చి నెలలో, మలిమత్ కమిటీ రిపోర్ట్ భారతీయ శిక్షా స్మృతి కి కొన్ని సంస్కరణలను ప్రభుత్వానికి ఇచ్చింది. నేర పరిశోధనను, ప్రాసిక్యూషన్ ను విభజించమని (



బ్రిటన్ లోని సి.పి.ఎస్.న్ వలె) దానివలన నేరాలు , శిక్షలు తొందరగా పరిష్కారం అవుతాయని పేర్కొంది. యూరోపియన్ క్రిమినల్ జస్టిస్ పద్ధతి ఈ రిపోర్ట్ కి ఆధారం మార్పు సహజం...కానీ ఒక స్థిరమైన మార్పు ఉండాలి.ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న నేరాలు దృష్ట్యా ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి.అదే విధంగా సమాజంలో పలుకుబడి ఉన్నవారు సులభంగా శిక్షల నుండి తప్పించుకుంటున్నారు. పేదవారికి సత్వర న్యాయం జరగాలంటే, వారి తరుపున వాదించేందుకు లాయర్లకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. చట్టాల గురించి ప్రజల్లో చైతన్యం పెంచాలి. అదే విధంగా పోలీస్ సిబ్బందిని కూడా పెంచాలి.

## అర్ధరాత్రి - పోలీసుల వేధింపులు, కుటుంబం భయభ్రాంతులకు గురైన ఘటన



**అక్షర విజేత ఖమ్మం:-**
నగరంలోని ఖానాపురం హవేలీలో వడ్లమూడి ఈశ్వరమ్మ కుటుంబం పోలీసుల వేధింపులతో భయపడి, చట్టపరమైన వివాదం నడుస్తున్న నేపథ్యంలో ఇంటి నుండి బలవంతంగా బయటికి పంపబడ్డారు. 2024 అక్టోబర్ 3న అర్ధరాత్రి సుమారు 1:30 గంటలకు ఈశ్వరమ్మ ఇంటి తలుపులు కొట్టడంతో ప్రారంభమైన ఈ ఘటన, తీవ్ర ఆందోళనను కలిగించింది. గౌరీశెట్టి గోవర్ధన్, చోదవరపు భవాని, మర్రి మంగమ్మ, మర్రి వీరస్వామి పెద్ది ధనంజయ (ట్రాఫిక్) ఎస్ఐ వెంకన్న, ఖానాపురం హవేలీ పోలీసు సిబ్బందితో కలిసి వచ్చారు. ఈశ్వరమ్మ వారి కుటుంబ సభ్యులను ఇంట్లో ఉన్నవారిని తీవ్రంగా బెదిరించి. స్టేషన్ తీసుకెళ్లారు ముఖ్యంగా, ఈశ్వరమ్మ పెద్ద కుమారుడు వడ్లమూడి నాగేశ్వరరావు కొట్టి నిద్రిస్తున్న ధరణిశ్వర్ వారికి వారికి సహకరించిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి, ట్రాఫిక్ ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో ఖానాపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసు వాహనంలో కానిస్టేబుళ్లు వారి ఇంటి గేటుకు తాళం వేసి, ఈశ్వరమ్మను తెల్లవారుజామున 3:30 గంటలకు బల్లెపల్లిలోని వారి చిన్న కుమారుడు వడ్లమూడి నరేంద్రబాబు ఇంటి వద్ద దింపారు. ఈ మొత్తం వ్యవహారం, ఇప్పటికే ఖమ్మం కోర్టు మరియు హైదరాబాద్ హైకోర్టు పరిధిలో ఉన్న కేసు పరిస్థితుల్లో, పోలీసుల కక్షపూరిత చర్యగా అభిప్రాయపడ్డారు ఈశ్వరమ్మ. అక్టోబర్ 4న హైకోర్టులో విచారణకు వెళ్లాల్సిన కేసు నేపథ్యంలో, అక్టోబర్ 3 అర్ధరాత్రి ఈ ఘటన జరిగి, కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యమని ఆమె ఆరోపించారు. న్యాయ వ్యవస్థ పైన మాకు నమ్మకం ఉందని మాకు పూర్తిగా న్యాయం జరుగుతుందని మేము ఆశిస్తున్నాము వారు కావాలని ఎన్ని ఇబ్బందులు పెట్టినా అంతిమంగా న్యాయం మా వైపే ఉంటుందని మేము నమ్ముతున్నాము పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా న్యాయం మాకు జరుగుతుందని ఆమె పేర్కొన్నారు..

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును రెండవ రోజు పోటీలను ప్రారంభించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్





**అక్షర విజేత ఖమ్మం :-**
స్థానిక ఎస్ ఆర్ . బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును రెండవ రోజు ముఖ్య అతిథిగా ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ ప్రారంభించారు . సంతోష మెమోరియల్ టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా పలు మండలాల నుంచి 40 క్రికెట్ క్రీడా జట్లు పాల్గొంటున్నాయి . నాయకులు మాటేటి కిరణ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు . బలుసు మురళి తన స్నేహితుని పేరు మీద ఈ మ్యాచులు తన స్నేహితుని జ్ఞాపకాలు గుర్తు చేస్తూ స్నేహానికి ఉన్న విలువను మరొక్కసారి నిరూపించారన్నారు . యువత మొబైల్ లకే పరిమితం అవ్వకుండా ప్రతిరోజు కనీసం ఒక గంట బహిరంగ ఆటలు ఆడాలని సూచించారు . దీనివలన శారీరకంగా మానసికంగా చాలా దృఢంగా ఉంటారు అని సూచించారు . అలాగే పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ , సాయి కళ్యాణ్ , వియుకే ప్రాన్స్ ఉపేందర్ , నజీర్ , ఆర్గనైజింగ్ కమిటీ – కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య , కొనపర్తి గోపి , ఆలేటి వెంకటేష్ , కొమ్ము మహేష్ , కే.సాయి , భరత్ చౌదరి , అభి , నాని , హనీష్ , పి.సాయి , సాయి చందు తదితరులు పాల్గొన్నారు .

## మేడ్చల్ కు మెట్రోను విస్తరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

### - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-**
మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బృహత్ ప్రణాళికతో మహానగరాభివృద్ధి గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నగరానికి నలువైపులా మెట్రో విస్తరణ, ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో పెద్దలు కేసీఆర్ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసి నగరానికి ఉత్తరం వైపున కొంపల్లి, మేడ్చల్ ప్రాంతాలతో పాటు తూముకుంట, శామీర్పేట్ ప్రాంతాలకు మెట్రో విస్తరణ పై సర్వే సంస్థలను ఎంపిక చేసి పనులను అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పక్కన పెట్టి ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి మెట్రో విస్తరణ ను చేపట్టాలని అనుకోవడం కుత్బుల్లాపూర్ ప్రజలను అవమానించడమే. ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపి ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారు. ఫోర్త్ సిటీ పేరుతో తన ఊహల నగరంగా సృష్టించి లేని నగరానికి మెట్రో విస్తరణ పేరుతో 8 వేల కోట్ల రూపాయలు ప్రతిపాదించడం వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపార ఆలోచన తప్పా ప్రజలకు ఎటువంటి మేలు జరగదు. ఫోర్త్ సిటీ పేరుతో ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్థ రాజకీయాల కోసం కాదుప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్థ రాజకీయాల కోసం కాదు. ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ భూములను పోగుచేసి వ్యాపారం చేస్తూ తమ స్వార్థ రాజకీయాల కోసం కుత్బుల్లాపూర్, మేడ్చల్ ప్రజలను విస్మరిస్తున్నారు. ముఖ్యమంత్రి తన అనుభవరాహిత్యం, అసంబద్ధ నిర్ణయాలతో కోర్టులతో నిత్యం మొట్టి కాయలే. చెరువుల పరిరక్షణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటుచేసిన హైడ్రా, మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇల్లా కూల్చివేత, ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి నిధుల కేటాయింపు వంటి నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నిర్ణయాల వెనుక ముఖ్యమంత్రి అనుభవ రాహిత్యం, అవగాహన లేమి స్పష్టంగా కనపడుతుంది. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతినిత్యం కోర్టులు మొట్టికాయలు వేస్తూనే ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ కు మెట్రోను ప్రతిపాదిస్తూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సర్వే సంస్థలకు పనులు అప్ప చెప్పడం, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మేడ్చల్ మెట్రో పనులను విస్మరించడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. మాకు న్యాయబద్ధంగా రావాల్సిన మేడ్చల్ మెట్రో ను సాధించి తీరుతాం. మేడ్చల్ కు మెట్రోను విస్తరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాంఉత్తర తెలంగాణకు నగరానికి కనెక్టివిటీగా ఉన్న జాతీయ రహదారి 44 లో మేడ్చల్ ప్రాంతం గుండా నిత్యం నిజామాబాద్, కరీంనగర్, ప్రాంతాలకు మంత్రులు ప్రయాణిస్తూ ఉంటారు. మేడ్చల్ కు మెట్రో ను విస్తరించకుంటే ఈ మార్గంలో ఏ ఒక్క మంత్రిని కూడా తిరగనివ్వం. అడ్డుకొని తీరుతాం. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో పాల్గొన్న ఎమెల్సీ శంభీపూర్ రాజు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి కౌసల్య కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా శ్రీ వెంకట శివ శ్రీరామ ఆంజనేయ లలిత అమ్మవారి ఆలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఏర్పాటు చేసిన దుర్గా దేవి అమ్మవారిని సందర్శించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వార్లకు అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్, బౌరంపేట్ పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కార్పొరేటర్ బాలాజీ నాయక్, నిజాంపేట బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు చందు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాటికాపర సంఘం అధ్యక్షుడిగా తిరుమగళ్ల నరసింహ



**అక్షర విజేత మహేశ్వరం**
తెలంగాణ మాల బ్యాగరి కాటికాపరుల స్మశాన వాటికల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాదే సత్తయ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదే మల్లేష్ మరియు రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదె కుమార్,ఆధ్వర్యంలో ఈరోజు కందుకూరు మండలం స్మశాన వాటికల సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది కందుకూరు మండలం అధ్యక్షులుగా తిరగమల్ల నరసింహ ఉపాధ్యక్షులుగా వేముల మహేష్ ప్రధాన కార్యదర్శిగా గాదే చెన్నయ్య కోశాధికారిగా గాదే శేఖర్ వర్రీ ప్రశాంత్, అధ్యక్షులుగా గాదే లక్ష్మయ్య పులి రాములు కార్యదర్శులుగా పులి కరుణాకర్ గాదె సుధాకర్ గాదే చెన్నయ్య గాదే దానయ్య టి వీరయ్య సహాయ కార్యదర్శులుగా మండల రాజు పరశురాం గాదే మహేందర్ గూడూరు రాములు పరశురాం కమిటీ సభ్యులుగా గాదే చెన్నయ్య గాదే మల్లేష్ శ్రీకాంత్ ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాటికాపరులకు ప్రభుత్వం ద్వారా ఈఎస్ఐపిఈ ఆరోగ్యశ్రీ కార్డులు ప్రతి గ్రామంలో కాటికాపరిగా పనిచేసే కుటుంబంలో వ్యక్తి చనిపోయిన మండల అధికారి ద్వారా తక్షణ దహన సంస్కారాల కోసం 25 వేల రూపాయలు అందించాలి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేయాలి 25 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## లారీని ఢీకొన్న కారు

### - ముగ్గురికి స్వల్ప గాయాలు



**అక్షర విజేత కొండపాక**
ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న కారు లారీని ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికీ సల్పగాయాలైన సంఘటన ఆదివారం రవీంద్రనగర్ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుబాయ్ నుండి వస్తున్న బెజ్జంకి మండలం వండ్లురు గ్రామానికి చెందిన శేఖర్(26),అతని మిత్రులు అజయ్ (28), సతీష్ (28) హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తీసుకొని వండ్లురు గ్రామానికి వెళ్తుండగా వీరి కారు రవీంద్రనగర్ సమీపంలో రాగానే వీరి ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేసి ఎడమ వైపు వెళ్తుండగా కారు అదుపుతప్పి లారీ ని వెనక నుండి బలంగా ఢీకొట్టగా కారు ముందుబాగం పూర్తిగా ధ్వంసం అయింది. కాగా కారు లో వున్నా బెళున్లు ఓపెన్ కావటం తో ముగ్గురు స్వల్ప గాయలతో బయటపడ్డారు. ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక "108"సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్ళి గాయపడిన వారికి ఘటన ప్రాంతంలోనే ప్రాథమిక చికిత్స అందించి సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

## ప్రవక్త మొహమ్మద్ (స) పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతీ నరసింహానంద్ సరస్వతిపై ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ రమణ మూర్తికి ఫిర్యాదు

**- సమ్మాన్ ఎన్జీవో సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి, న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్**



**అక్షర విజేత ఖమ్మం:-**
సెప్టెంబర్ 29 న ఉత్తర ప్రదేశ్ ఘజియాబాద్ లోని దస్నా దేవి మందిర ప్రాంతం , హిందీ భవన్ లో జరిగిన వేడుకల్లో ప్రవక్త మొహమ్మద్ (స) పై యతీ నరసింహనంద్ సరస్వతి విషం చిమ్మారు , మత విద్వేషాలు రెచ్చగొట్టే లా వ్యాఖ్యలు చేశారు . ఆ వీడియో లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారి కేవలం భారతదేశం , అరబ్ దేశాల్లోనే కాక అనేక దేశాల్లో యతీ నరసింహనంద్ సరస్వతి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు . చాలా చోట్ల ప్రజలు నిరసనలు తెలిపారు . ఎఫ్ఐఆర్ లు కూడా నమోదు అయ్యాయి అని అన్నారు . గతం లో కూడా మహిళల పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి జైలు పాలు అయి బెయిల్ మీద బయట తిరుగుతున్న నరసింహానంద్ , సరస్వతి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ప్రవక్త మొహమ్మద్ కేవలం ముస్లిం సమాజానికే కాకుండా సమస్త మానవాళికి మానవతా విలువలు నేర్పించిన మహనీయుడు అటువంటి మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వారు . వారి గురించి విషపూరిత వ్యాఖ్యలు చేయడం ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సమాజం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు . బెయిల్ పై బయట తిరుగుతూ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తను పోలీసు న్యాయ వ్యవస్థ ను అపహాస్యం చేయడం తో సమానం భావిస్తున్నామన్నారు . యూపి సిఎం యోగి ప్రభుత్వం కాషాయ నాయకుల పై మెతక వైఖరి కి కారణం అని అగ్రహాలు నిరసనలు వెల్లువెత్తాయి అని సాదిక్ షేక్ పేర్కొన్నారు . ఇటువంటి వారి వల్ల మన భారత దేశ మత సామరస్యానికి , లౌకికవాదానికి , భిన్నత్వం లో ఏకత్వం కి తీవ్ర ప్రమాదం ఉంది అన్ని మతాల వారు ముఖ్యంగా యువత ఇటువంటి వారి ప్రసంగాల తో జాగ్రత్త గా ఉండాలని సూచించారు . భావోద్వేగలకు లోనవకూడదు అని కోరారు . ముస్లిం మైనారిటీల పై విషపూరిత ప్రసంగాలు చేయడం , బెయిల్ పై బయటకు రావడం మళ్ళీ మత విద్వేషాలు రెచ్చగొట్టడం యతీ నరసింహనంద్ సరస్వతి కి అలవాటు గా మారిందన్నారు . ప్రవక్త మొహమ్మద్ పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు భారతదేశానికి , ప్రపంచ దేశాల ముందు అపకీర్తిని తెచ్చి పెడుతున్నాయి . యతి లాంటి వారి పై ఉప లాంటి చట్టాలు పెట్టి మరలా ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా చూడాలని కోరారు . భవిష్యత్తు లో ఎవరైనా ఇటువంటి విషపూరిత ప్రసంగాలు చేయాలి అంటే చట్టానికి భయపడేలా ఉండాలి అని సాదిక్ షేక్ డిమాండ్ చేశారు . సామాజిక మాధ్యమాల నుండి యతి నరసింహనంద్ విషపూరిత వ్యాఖ్యలను తొలగిస్తూ... ఖమ్మం లో కూడా ఎవరైనా వీడియోలను పోస్ట్ చేస్తూ ముస్లిం మైనారిటీ ల పై , ఇస్లాం పై , విషం చిమ్మకుండా నిఘా ఏర్పాటు చేయాలని అలాగ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ (ఐపిఎస్) ను అడ్వకేట్ సాదిక్ షేక్ ఫోన్ లో సంప్రదించి యతీ నరసింహనంద్ , సరస్వతి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను దృష్టి కి తీసుకొని వెళ్ళగా వారి సూచనల మేరకు ఏసీపీ రమణ మూర్తి కి ఫిర్యాదు చేయడం జరిగింది అని పేర్కొన్నారు . అడ్వకేట్ సాదిక్ షేక్ నాయకత్వం మరియు సమ్మాన్ ఎన్జీవోస్ (సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృది,న్యాయ్ ) ఆధ్వర్యం లో చేసిన ఫిర్యాదు లో ప్రముఖ సీనియర్ న్యాయవాది అక్బర్ , ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సిటీ మైనారిటీ అధ్యక్షుడు అబ్బాస్ బేగ్ , ఖమ్ముద్దీన్ , అబూ బకర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## భీమ్గల్ కేంద్రంలో గల బోయ్ గల్లీలో చిన్నయ్య లక్ష్మీ దంపతులకు ఆర్థిక సహాయం అందించండి.. ఆదుకోండి



**అక్షర విజేత మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణం లోని బోయిగల్లిలో నివసిస్తున్న చిన్నయ్యాలక్ష్మి దంపతులకు తినడానికి తిండి లేక హాస్పిటల్ ఖర్చులకు డబ్బులేక వున్నారని తెలిసి శ్రీ భారతీ విద్యాలయం 2001-02 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నిరు పెద కుటుంబం చిన్నయ్య కు 7500 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ వారి అవసరాలు హాస్పిటల్ కర్చులకోసం మాకు తోచినంత సహాయం చెయ్యడం జరిగింది. మా 2001-02 బ్యాచ్ ఇప్పటికే చాలా మందికి హెల్ప్ చెయ్యడం జరిగింది, ముందు ముందు కూడా మాకు తోచినంత సహాయం చెయ్యడానికి అందుబాటులో వుంటాం అన్నారు. ఇందులో బోదిరే సుమన్, సురేష్, ఆరీఫ్, నర్సింగ్ రావు, బండి శ్రీనివాస్, సుమలత, స్వరూప, నీరజ, సునీత, గంగస్వామి, రాము, మహేష్, స్వామి, కృష్ణ, హరికృష్ణ, ప్రవీణ్, శ్రీను, సాయిలు, తుకారాం, మోహన్ పాల్గొన్నారు.

# ఘనంగా కాపు జన్మదిన వేడుకలు

**అక్షర విజేత డి హిరేహాల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహాల్ మండల పరిధిలోని హిర్దేహాల్ గ్రామము సమీపంలో రాయదుర్గం నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు మన అందరి ప్రియతమ నాయకుడు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.రాయదుర్గం నియోజక వర్గం వ్యాప్తంగా కాపు రామచంద్రారెడ్డి గారి అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రియతమ నేత జన నాయకుడు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు తమ అభిమానుల మధ్యలో కేక్ కట్ చేసి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున పలకరించి స్వయంగా తానే అభిమానులకు విందు భోజనం వడ్డించి మీరు నా మీద పెట్టుకున్న రాయదుర్గం ప్రజల అభిమానాన్ని ఎప్పటికి మర్చిపోలేని ఆత్మీయ సంభంధం అని శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు తెలిపారు.తమ అభిమానులకు ఏ కష్టంలో సుఖంలో ఏ సమయంలో కూడ మీకు అండగ ఉంటానని తమ అభిమానుల ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీమతి కాపు భారతి యువ నాయకుడు కాపు ప్రవీణ్ రెడ్డి గారువారి కుటుంబ సభ్యులు ఎం వన్నురస్వామి యు చంద్ర రెడ్డి ఈశ్వర రెడ్డి బోర్ వేల్ నాగిరెడ్డి,రాళ్ళ తిమ్మరెడ్డి కేశవ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఓబుళాపురం మల్లికార్జున



గొల్ల సురేష్ తిమ్మలాపురం బసవరాజు పులకుర్తి చంద్ర గన్ని గౌడ విజయ గౌడ ధర్మేంద్ర గౌడ మాధవ రెడ్డి గౌని లక్ష్మీకాంత రెడ్డి కల్యం సురేష్ సోమలాపురం మేఘనాత్ రెడ్డి కాదలురు హనుమంత రెడ్డి బిటిపి గోవిందాబెలోడోరామం జినేయులుశివ కుమార్ టౌన్ ముస్తక్ వలి భాష సత్తిష్ వాల్మికి పవన్ కుమార్ ఎస్టీ సిద్దప్ప,వైజాగ్ రవి, వైజాగ్ రిబ్కాపుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు అన్నపూర్ణ దేవి అలంకరణలో రాజరాజేశ్వరి దేవి

**- దేవి నవ రాత్రుల సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మోదిని ప్రబులింగం కుటుంబ సభ్యులు**



**అక్షర విజేత మహేశ్వరం**
మహేశ్వరం మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవి నవ రాత్రుల సందర్బంగా 4వ రోజు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన సందర్బంగా శ్రీ శివగంగ రాజరాజేశ్వరీ ఆలయ ప్రాంగణం లొ మోదీని ప్రభు లింగం, మోదీని సంతోష్ కుమార్ మహేశ్వరం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ దాతలు మోదీని ప్రభు లింగం కుటుంబసభ్యులు , శ్రీ శివగంగ రాజరాజేశ్వరీ ఆలయ చేర్మెన్ అల్లే కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రం ఇచ్చిన గ్రామీణ వైద్యులు

**అక్షర విజేత నర్సంపేట/**
తెలంగాణ ఉద్యమ రథసారథి సకలజనుల సేనాని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు తెలంగాణ అనుభవైద్యుల సంఘాల సమైక్య నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటనారాయణ ప్రధాన కార్యదర్శి కే భరత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం కు గ్రామీణ వైద్యులపై జరుగుతున్న టి ఎస్ ఎం సి. ఎన్ ఎం సి ఔషధ నియంత్రణ శాఖ వారిచే జరుగుతున్న దాడులు ఆపాలని, గత ప్రభుత్వాం జీవో నెంబర్ 429 /1273 ప్రకారం కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణ ప్రారంభించి సర్టిఫికెట్ జారీ చేయాలని వృత్తిపరమైన రక్షణ కల్పించాలని, కోరారు. దశాబ్దాల మా పోరాట ఫలితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 2008 జీవో నెంబర్ 429 ద్వారా రాష్ట్రంలోని ఆర్ఎంపిపీ ఎంపీలకు వన్ టైం సెటిల్మెంట్ గా కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ అనే సర్టిఫికెట్ కోర్స్ రూపొందించి పారామెడికల్ బోర్డు ద్వారా దరఖాస్తులు సేకరించి ఏ పీ వి.వి.పి, హెచ్ ఎం ఆర్ ఐ ల సమన్వయంతో అన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో 2009 అక్టోబర్లో శిక్షణ ప్రారంభించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత అట్టి శిక్షణ కార్యక్రమం ఆగిపోయినది. మన తెలంగాణ కళా సహకారమైన తర్వాత అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం జూన్ 29 2015 వ తేదీన జీవో నెంబర్ 428 ద్వారా పై శిక్షను తిరిగి ప్రారంభించింది. కానీ ఆ జీవో లోని కొన్ని అంశాలు ( ఐ వి ఫ్లూయిడ్ ఎక్కించకూడదు ఇంజక్షన్స్ ఇవ్వకూడదు మందులు రాయకూడదు ) 428 జీవోలో చేర్పించినారు కొన్ని మెజార్టీ సంఘాలు అట్టి జీవోను వ్యతిరేకించడం వలన శిక్షణ ప్రారంభం కాలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో గ్రామీణ వైద్యులకు గుర్తింపు అనే అంశాన్ని చేర్పించినారు. గ్రామీణ వైద్యుల పై దాడులు ఆపి, గ్రామీణ వైద్యులకు చట్ట భద్రత కల్పించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేయాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ద్వారా ప్రభుత్వాన్ని కోరడమైనది ఈ కార్యక్రమంలో అను వైద్యుల సంఘాల సమైక్య డివిజన్ కోశాధికారి బి ధనుంజయ్, సుధాకర్ ఖానాపూర్ మండలం అధ్యక్షులు గులాంబాబా, వెంకటేశ్వర్లు పిచ్చిరెడ్డి,రాజు,భద్రయ్య, జానీ మియా, కుమార్, రజాక్, రామన్న తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్:**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల సాయికిరణ్ కు 43500 రూపాయల చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ టీ డబ్ల్యూ ఆర్ స్కూలులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత నర్సంపేట/**

ఖానాపురం మండలం అశోక్ నగర్ టి జి టి డబ్ల్యూ ఆర్ స్కూల్ అశోక్ నగర్ గ్రామంలో1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అశోక్ నగర్ టి జి టి డబ్ల్యూ ఆర్ స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. పదవ తరగతి చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి గురువులను ఆహ్వానించి గురువులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా గురువులకు విద్యార్థులకు ఆత్మీయ అలింగనం చేసుకున్నారు సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో అశోక్ నగర్ స్కూల్లో నిర్వహించుకోవడం మన యొక్క పూర్వజన్మ సుకృతమని వక్తలు కొనియాడారు ఇక ముందు కూడా మాతోటీ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా గురువులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు

## అక్రమంగా గోవులను తరలిస్తున్న నిందితులపై కేసు నమోదు



**అక్షర విజేత వాజేడు**

అక్రమంగా గోవులను గోవదశాలకు బోలేరో వాహనంలో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. పోలిసుల కథనం మేరకు..ఆదివారం రోజు తెల్లవారు జామున ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధ పూరం క్రాస్ వద్ద పోలీసులు వాహనల తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఛత్తీస్ ఘడ్ నుండి హైదారాబాదు లోని గోవద శాలకు ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా బోలేరో వాహనంలో గోవులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు షేక్ అలీ, షేక్ మొయినోద్దిన్ వాజేడు పోలిసులు పట్టుకున్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఏస్పై రుద్రారపు హరిష్ తెలిపారు. ఈ తనిఖీలో పట్టుబడిన గోవుల సంరక్షనార్దం వాటిని గోశాలకు తరలించినట్లు ఏస్పై హరిష్ తెలిపారు. ఈ సందర్బంగా ఏస్పై హరిష్ మాట్లడుతూ..చట్ట వ్యతీరేక మైన కార్యకలపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శాంతినగర్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత, తాండూరు**

తాండూరు పట్టణంలోని సాయిపూర్ శాంతినగర్ కాలనీలో మాజీ జడ్పిటీసీ ఉప్పరి స్వరూప మల్లేశం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అంబారాన్ని అంటుతున్నాయి. కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో హెూరెత్తించారు. శనివారం రాత్రి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునీతా సంపత్, ఆర్బీఎల్ఓ అధినేత బయ్యని సరళారెడ్డి ముఖ్య అతి అతితులుగా పాల్గొన్నారు . మహిళలతో కొద్దిసేపు వారు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి, గాజీల మాధవి, కాలనీ , కాంగ్రెస్ నాయకులు ఉప్పరి మల్లేష్, ఏకాదంత ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పరి రవితేజ సాగర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు..

### మైనింగ్‌పై బహుజన సమాజ్ పార్టీ చేసిన ఉద్యమం ఫలించిందా

# లేక మమ్మల్ని మభ్యపెడుతున్నారా బహుజన సమాజ్ పార్టీ

### - రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు



**అక్షర విజేత డి హిరేహాల్**

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహాల్ మండలంలోని కొనసాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై మొట్టమొదట జిల్లా కలెక్టర్ కంప్లైంట్ చేయడం జరిగింది. తరువాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు కొల్లు రవీంద్ర , మైనింగ్ డైరెక్టర్ డిఆర్ఓ, కంప్లైంట్ చేసిన విషయం తెలిసినదే. నాలుగు రోజుల నుండి మైనింగ్ అండ్ రెవెన్యూ డిపార్ట్మెంట్. చర్యలు తీసుకున్నాము అక్రమాలను ఆపడం జరిగింది. అని చెబుతున్నారు. ఎమ్మార్వో మేము మాట్లాడితే. ప్రస్తుతానికి. ఈ సర్వే నంబర్ లో ఉన్న అక్రమ మైనింగ్ ఆగిందని తెలిసింది. సోమవారం కర్నూలు నుండి కూడా కొంతమంది మైనింగ్ ఇతర అధికారులు ఎంక్వయిరీకి వస్తున్నారని తెలిసిందన్నారు అధికారులు సక్రమంగా ఎంక్వయిరీ చేసి.ఇలాంటి అక్రమ మైనింగ్లను ఆపాలని మేము కోరుకుంటున్నాం. అని తెలిపారు కఅధికార పార్టీకి సంబంధించిన. కంపెనీలు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి అన్నారు. వచ్చిన అధికారులు దీనిపై కూడా. విచారణ జరపాలని. బహుజన్ సమాజ్ పార్టీ సిందనూరు నాగరాజు తెలిపారు కంపెనీకి సంబంధించిన. కంపెనీ మట్టి తవ్వకాలు జరుగుతుందో కూడా మాకు తెలుసు. అన్నారు. అధికారులు కంపెనీ పై చర్య తీసుకోవాలి. అని తెలిపారు . పూర్తి ఆధారాలతో కలెక్టర్ గారికి వినతిపత్రం అందిస్తామన్నారు ముఖ్యమంత్రి. వివరిస్తాం. కంపెనీలో ఎంతెంత వాటాలో. అధికార పార్టీ నాయకులకు అందుతున్నాయో మాకు తెలుసు. అన్నారు ఆ విషయాలను. కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు బహుజన సమాజ్ పార్టీ చిందనూరు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.

## వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు కూష్మాండ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు





**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**

దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు కుస్మాండా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు సాయి వైదిక నిర్వహణలో భక్తులు జంటలుగా పూజలో కూర్చుని అమ్మవారికి కుంకుమ పూజ, కలశపూజ నవగ్రహ పూజ వైభవంగా నిర్వహించారు. రేపు అమ్మవారి సన్నిధిలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశామని దుర్గ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు కరుణాకర్ పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు తీసుకొచ్చిన నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా యూత్వ్యవస్థాపక అధ్యక్షులు జాగిలం కరుణాకర్, అధ్యక్షులు మేడిపల్లి ముత్యంరెడ్డి, దుర్గా యూత్ సభ్యులు అంబటి కరుణాకర్, జాగిలం భాస్కర్, మేడిపల్లి శేఖర్, అరికంటి సాగర్, శనిగారపు వినోద్, చొప్పరి రామకృష్ణ, శనిగారపు నరేష్, ఆరెల్లి వెంకటి, కథలాపూర్ నరేష్ కుక్కదువా సంజయ్, బద్ది సంజయ్, శనివారపు నరేష్, కొప్పెల గౌతంరెడ్డి , నాంచారి వినోద్, శనివారపు నాగరాజ్ తదితరులు ఉన్నారు

# కామ్రేడ్!లక్ష్మీ దేవమ్మ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా కేంద్రంలో కళ్యాణ సాయి గార్డెన్ లో నిర్వహిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ అమ్మ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన లిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతు, కామ్రేడ్ ఈ సమాజానికి కావలసినది మంచి కమ్యూనిస్టు ఆ కమ్యూనిస్టు ఎవరైనా ఉన్నారంటే అది లక్ష్మీదేవి అమ్మ మంచి లక్షణాలతో కూడిన మంచి నాయకురాలు మహిళలను ప్రోత్సహింపు పార్టీ పెరుగుదల కోసం కృషి చేసిన వ్యక్తి అని వారు కొనియాడారుకామ్రేడ్ పి మధు మాజీ ఎంపీ సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు లక్ష్మీ దేవమ్మ సిపిఎం లక్ష సాధన కోసం చేయవలసిన కృషిని అనుక్షణం గుర్తుచేసే ఆదర్శమూర్తి, అణగారిన ప్రజల మనిషి ఆమె గొప్ప నాయకురాలుని కోలిపోయాం వనపర్తి నివాసం, మహబూబ్నగర్ శ్రీహరి స్వాతంత్ర సమరయోధుడు, ప్రముఖ న్యాయవాది, గత రెండు సంవత్సరాల క్రితం స్వర్గస్తులైనారు. లక్ష్మీదేవి అజ్ఞాతవాసిగా ఉండి ఏదైనా పంపిన పుడు తన పేరు రావడానికి కూడా ఇష్టపడకుండా పార్టీకి సహాయం చేసేన వ్యక్తి వారుఅమే.లక్ష్మీదేవమ్మ సెప్టెంబర్ 13వ తేదీన హైదరాబాదులో మరణించారు . మరణానికి ముందు కూడా పార్టీ నాయకులు ఎలా ఉన్నారు? పార్టీ బాగోగులు ఏంటి అని అడిగి తెలిసినటువంటి గొప్ప యోధురాలు కామ్రేడ్ ఎన్ఎస్ లక్ష్మీదేవి గారు అని అన్నారు.ఆమెకు మనస్ఫూర్తిగా విప్లవ జోహార్లు అర్పించారు.లికుమారుడు అరుణ్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మనమరాలు మమత మృత దేహాన్ని మహబూబ్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు అందించారు. లక్ష్మీ దేవమ్మ సిపిఎం ఉమ్మడి జిల్లా నాయకురాలుగా మహబూబ్ నగర్ జిల్లాలో 1986-87 సంవత్సరంలో భయంకరమైన కరువు ఏర్పడింది. ఆకలి చావులు సంభవించినాయి. గు మ్మడం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆకలి చావుల కుటుంబాలను సందర్శించి ఆరోజు టిడిఫి ప్రభు త్వం రామారావు ముఖ్య మంత్రి ని గుమ్మడం గ్రామానికి రప్పించడం. సిపి ఎం పార్టీపోరాట ఫలితం. జిల్లాలో అంబలి కేంద్రాలు దాతల దగ్గర నిధులు సేకరించి నిర్వహించిన దాంట్లో లక్ష్మీదేవమ్మ పాత్ర గొప్పది. మహిళల సమస్యల పై అనేక పోరా టాలు నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా లో మహిళ ఉద్యమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.చనిపోయే వరకు పార్టీ సభ్యులుగా కొనసాగారు. ఆమె ఆశయాలన్ని ముందుకు తీసుకపోయేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు..

# అమరజీ లక్ష్మి దేవమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

ఇటీవలే మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నివాళులు అర్పించారు ఆదివారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి మండపంలో ఏర్పాటు చేసిన పాల్గొన్న ఆయన అమరజీవి లక్ష్మీదేవమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.పార్టీ అభ్యున్నతికి లక్ష్మీదేవి అమ్మ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జూబ్బర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కెసిఆర్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





**అక్షర విజేత సిద్దిపేట**

పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రతి ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించి వివరాలు తెలుసుకోవడం జరుగుతుం దన్నారు. ఎవరు ఉంటున్నారు ఎక్కడ నుండి వచ్చారు ఎన్ని రోజుల నుంచి ఉంటున్నారు. వారు బతకడానికి చేస్తున్న పనులు ఏమిటి ఎక్కడ పనిచేస్తున్నారు, ఎక్కడికి వెళుతున్నారు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తున్నారా తదితర వివరాలు కనుక్కోవడం జరుగుతుంది. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అందులో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బ్లాక్ లో వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే 100 కాల్ చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలం దిస్తారని ప్రజలు మహిళలు ఎలాంటి భయాలకు ఆందోళనకు గురికాకుండా నిర్భయంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు. అవుట్ పోస్టులో 24,7 పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడిన ఏవైనా సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## - ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్



**అక్షర విజేత నారాయణపేట /**

లినారాయణపేటలిమహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమం కోసం ఆహార చార్జీలను

# పెంచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

## - ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, బీర్ల ఐలయ్య



**అక్షరవిజేత, మానకొండూరు :**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వస్తువులు ఆహార ధాన్యాలు కూరగాయలు మరియు ఇతర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగినప్పటికీ 2017లో చివరిసారిగా సవరించబడిన డైట్ ఛార్జీలు మారకుండానే ఉన్నాయని ఈ స్తబ్దత వలన విద్యార్థులకు తగినంత మరియు పోషకమైన భోజనం అందించడం కష్టతరం చేసిందని గత కొన్నేళ్లుగా మార్కెట్ ధరలు బాగా పెరిగినందున సమతుల్య మరియు పోషకమైన భోజనం అందించే ఖర్చును కవర్ చేయడానికి ఈ రేట్లు ఆచరణాత్మకంగా లేవని విద్యార్థులు ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాల వారు వారి రోజువారీ జీవనోపాధి కోసం ఈ పాఠశాలలు మరియు హాస్టళ్లలో అందించే ఆహారంపై ఎక్కువగా ఆధారపడుతున్నారని ఇది వారి ఆరోగ్యం శ్రేయస్సు మరియు విద్యా పనితీరును నేరుగా ప్రభావితం చేస్తుందని ఈ పరిస్థితిని పరిష్కరించడానికి ప్రస్తుతం ఉన్న డైట్ ఛార్జీలపై కనీసం 50% పెంచాలని షెడ్యూల్డ్ కులాలు (SC) షెడ్యూల్డ్ తెగలు (ST) మరియు వెనుకబడిన తరగతులు (BC) వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ సభ్యులు డా కవ్వంపల్లి సత్యనారాయణ, బీర్ల ఐలయ్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు

**ప్రస్తుత ఆహార ఛార్జీలు:**

3 నుండి 7 తరగతుల విద్యార్థులకు: రూ. నెలకు 950

8 నుండి 10 తరగతుల విద్యార్థులకు: రూ. నెలకు 1,100

ఇంటర్మీడియట్ మరియు అంతకంటే ఎక్కువ విద్యార్థులకు: రూ. నెలకు 1,500 వుండగా ఇవి ఆహార అవసరాలను తీర్చడానికి సరిపోవని కనీసం ప్రస్తుతం ఉన్న డైట్ ఛార్జీలపై కనీసం 50% పెంచాలని

**సవరించిన ఆహార ఛార్జీలు:**

3 నుండి 7 తరగతుల విద్యార్థులకు: రూ. నెలకు 1,425

8 నుండి 10 తరగతుల విద్యార్థులకు: రూ. నెలకు1,650

ఇంటర్మీడియట్ మరియు అంతకంటే ఎక్కువ విద్యార్థులకు: రూ. నెలకు 2,250 కు సవరించాలని ఈ ప్రతిపాదిత పెంపుదల హాస్టల్‌లు విద్యార్థులకు పోషకమైన మరియు సరిపడా భోజనాన్ని అందించడం కొనసాగించగలదని సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థుల జీవన నాణ్యతను మరియు అభ్యాసాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని ఈ చర్య వలన చాలామంది సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చెందినవారికి మేలు జరుగుతుందని పరిగణనలోకి తీసుకుంటారని మరియు విద్యార్థుల సంక్షేమం కోసం ఆహార ఛార్జీలను పెంచడానికి తక్షణ చర్య తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## గుడుంబా పట్టివేత ఇద్దరిపై కేసు నమోదు



**అక్షర విజేత వాజేడు**

వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 163 జాతీయ రహదారిపై మండపాక వద్ద పెట్రోలింగ్ చేస్తూ వాజేడు ఎస్సై హరీష్, తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అత్కూరి రవి,అత్కూరి నాదు అను ఇద్దరు వ్యక్తులు శంకరాజుపల్లి గ్రామస్తులు నంబర్ ప్లేట్ లేని హీరో హెూండా ప్యాషన్ ప్లస్ బైక్ మీద వెళ్లుచు పోలీస్ వారిని చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకోగా వారి ఇద్దరి దగ్గర ఒక సంచిలో 200 లీటర్ల గుడుంబా, వాటి విలువ 80 వేల రూపాయలు ఉంటుంది.తార్లగూడెం నుండి వస్తుండగా పట్టుకొని వస్తుండగా పట్టుకొని పంచుల సమక్షంలో గుడుంబాను,వాహనాన్ని సీజ్ చేసి వాజేడు పోలీస్ స్టేషన్ కి తీసుకవచ్చి ఇద్దరు వ్యక్తులు,బైక్ పైన కేసు నమోదు చేశారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరరీ దేవిగా అమ్మవారు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి లో హనుమాన్ గుడి చైర్మన్ గూడూరు రఘుపతి రెడ్డి . మరియు భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో నాలుగో రోజు ఆదివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనమి స్తున్నారు. హనుమాన్ గుడి చైర్మన్ గూడూరి రఘు పతి రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలు చల్లని చూపు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు ఉండాలని సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో భజన మండలి కమిటి సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నవాబుపేటలో రేణుక ఎల్లమ్మ గుడిలో చోరీ

### - సంఘటన స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్

**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామం లోని రేణుక ఎల్లమ్మ గుడిలో దొంగతనం జరిగింది.గుర్తు తెలియని దొంగలు శనివారం రాత్రి గుడి ప్రధాన ధర్వజ తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు.రోజు లాగే ఆలయ ఆవరణలో చెత్త ఊడ్చి నీళ్లు చల్లడానికి పని చేసి వెళ్లే ఇదే గ్రామానికి చెందిన వరుకోలు సమ్మయ్య ఆదివారం ఉదయం 5 గంటలకు వచ్చే సరికి ఆలయంలో ఇనుప చువ్వల తలుపు తాళం తీసి ఉండడం గమనించి గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని మల్లేశంకు,సంఘ సభ్యులకు తెలిపాడు,వారు వెంటనే ఆలయం వద్దకు వచ్చి పోలీసులకు సమాచారం అందించగా,పోలీసులు వచ్చి పరిశీలించారు, క్లూస్ టీమ్ వచ్చి సంఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు.దొంగలు ఎత్తుకెళ్లిన ఆభరణాలు బంగారువి రెండు ముక్కుపుడకలు,పుస్తె,మట్టెలు,వెండి కళ్ళు,భక్తులు సమర్పించిన వెండి కళ్ళు 60 వరకు ఉంటాయని అంచనా,మొత్తం ఆభరణాల విలువ దాదాపు లక్షా యాభైవేల రూపాయలు ఉంటుందని గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని మల్లేశం తెలిపారు.దొంగతనంకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# పిడిఎస్ రైస్ పట్టివేత

**అక్షర విజేత నారాయణపేట**

నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అబాంగాపూర్ గ్రామంలో శివ లీల w/o శెట్టి శివప్ప అనే మహిళకు చెందిన కిరాణా షాప్ లో 14 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, అదే గ్రామానికి చెందిన శెట్టి శేఖర్ s/o శెట్టి చంద్రప్ప వ్యక్తి ఇంట్లో 2.30 క్వింటాళ్ల PDS రైస్ అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్ మరియు రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 16. 30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించి డిటి పంచనామానంతరం ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాముడు తెలిపారు..



# దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదానం!

- అన్నదాత పైనం నందు!!

- అన్నదాత కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!!



**అక్షర విజేత ,శివంపేట**

శివంపేట మండల కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయంలో దుర్గదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత పైనం నందు అన్నదాత కార్యక్రమానికి సహకరించిన వారు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండుగ పూట కూడా ప్రశాంతంగా బ్రతకనివ్వరా?

- వ్యర్థ పదార్థాలు,దుర్వాసనలతో తట్టుకోలేకపోతున్నాం
- హాస్పిటల్స్,హెూటల్స్,ఫంక్షన్ హాల్స్ వ్యర్థాలను డంపింగ్ యార్డులో పోయడమేంటి?
- డంపింగ్ యార్డు పై బగ్గు మంటున్న సోలిపూర్ గ్రామస్తులు.
- ఎమ్మెల్యే,కమిషనర్ స్పందించి తగు చర్యలు చేపట్టాలి
- సోలిపూర్ గ్రామస్తుడు,టిఎంఆర్పిఎస్.,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్





**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో**

వ్యర్థ పదార్థాలు,దుర్వాసనలతో తట్టుకోలేకపోతున్నామని,పండగ పూట కూడా మమ్మల్ని ప్రశాంతంగా బ్రతకనివ్వరా అంటూ సోలిపూర్ డంపింగ్ యార్డు పై మరోసారి బగ్గు మంటున్న సోలిపూర్ గ్రామస్తులు,ప్రజా సంఘాలు,మానవ హక్కుల సంఘాలు..డంపింగ్ యార్డుకు కేవలం మున్సిపాలిటీకి చెందిన వ్యర్థాలే కాకుండా,హాస్పిటల్స్,హెూటల్స్,ఫంక్షన్ హాల్స్,కంపెనీలకు చెందిన వ్యర్థాలను డంపింగ్ యార్డులో పోయడమేంటిని ప్రశ్నిస్తున్నారు టిఎంఆర్పిఎస్.,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోలిపూర్ గ్రామ నివాసి సింగపాగ జంగయ్య మాదిగ..ఆదివారం మీడియాతో మాట్లాడుతూ,,,సోలిపూర్ 5 వ వార్డులో షాద్ నగర్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో నుండి వచ్చే చెత్తను రోజు రోడ్డు పైనే వేసి హిటాచి రోజు ఆనేక వ్యర్థాలతో భాగ కుళ్లిపోయిన పాత చెత్తను కదిలించడం వలన విపరీతమైన దుర్వాసన వస్తున్నా,అధికారులు,నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆనేక వ్యర్థాలతో భాగ కుళ్లిపోయిన పాత చెత్తను తీసేటప్పుడు దుర్వాసన రాకుండా అలాంటి రసాయన స్ప్రే చేయలేకపోవడం విపరీతమైన దుర్వాసన వస్తుంది ఒక్క షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డుల చెత్తతో ఎక్కువగా యానికరమైన వ్యర్థాలు దుర్వాసనతో కూడిన వ్యర్థ పదార్థాలు కానీ షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎక్కువగా ప్రవేట్ హాస్పిటల్స్,హెూటల్స్,ఫంక్షన్ హాల్స్,షాద్ నగర్ ప్రాంతం చుట్టు చిన్న చిన్న ఆనేక కుటీర పరిశ్రమల నుండి కాకుండ నందిగామ,కొత్తూర్,బాల్ నగర్,మండలలలో ఉన్న పరిశ్రమల నుండి ధాభాల నుండి రాత్రి పగలు అనేక వ్యర్థ పదార్థాలు వేయడం వల్లనే డంపింగ్ యార్డ్ లో దుర్వాసన అధికమైపోతుంది కనుక పాత చెత్తను కదిలించకుండా ఒకవేళ కదిలించినచో దుర్వాసన రాకుండా రసాయన స్ప్రే చేసిన తర్వాతనే కదిలించగలరని కోరుతూ ఈ 5,6 రోజులు దేవి నవరాత్రుల పూజలు అలాగే మహిళలు బతుకమ్మ ఆడుకుంటారు కనుక డంపింగ్ యార్డులో కుళ్ళిపోయిన పాత చెట్లను కదిలించ వద్దని సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్ చేశారు...

# విజయభారతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**అక్షరవిజేత, మానకొండూరు :**

దివంగత న్యాయవాది పౌర హక్కుల సంఘం నేత బొజ్జ తారకం సతీమణి ప్రముఖ రచయిత్రి విజయభారతి మృతి పట్ల మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నివాళులర్పించారు ప్రముఖ రచయిత భోయి భీమన్న కుమార్తె సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జ మాతృమూర్తి అయిన విజయభారతి తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ గా అందించిన సేవలు మరువలేనివని తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు ఆదివారం రాహుల్ బొజ్జ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు విజయభారతి మరణం బాధాకరమని ఆవేదన చెందారు విజయభారతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు

# ఇందిరమ్మ గృహ పథకంతో నెరవేరనున్న పేదింటి కల

## - వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ



**అక్షర విజేత వర్ధన్నపేట**

వర్ధన్నపేట . పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల హామీలో భాగంగా ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదింటి ఇండ్ల కల నెరవేరనుందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా పేదలకు ఇండ్లు రాలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మీద ఏదో రకంగా పేదలకు సంక్షేమం చేకూరింది అన్నారు. ఇప్పటి ప్రభుత్వ హాయంలో అక్టోబర్ 15 నుంచి ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రతి గ్రామ గ్రామాన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఎలాంటి అవకతవక లేకుండా గ్రామంలో ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని పేర్కొన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు , ప్రతి పేదింటి బిడ్డకు న్యాయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు...

ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

ఆడపిల్లను పుట్టనిద్దాం పెరగనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో అంబేద్కర్ కాలనీలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ చిన్నపిల్లలు మహిళలను ముసలి వాళ్లనీ ఇలా వయసుతో సంబంధం లేకుండా హత్యలు, హత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న మృగాలకు కఠినమైన శిక్షలు వేసి మళ్లీ ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న కాలంలో మహిళలకు రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వాలు బాధ్యత నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వనజ, అర్చన, కళావతి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివి

- అనారోగ్యంతో బాధపడుతున్న రవికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత : వరంగల్ బ్యూరో**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జనగోని రవి అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు వెంటనే స్పందించి ఆర్థిక సహాయంగా 1.క్వింట బియ్యం, నూనె డబ్బాను అందించారు. వారి ప్రతినిధుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవలో ఉంటూ ఆపదని నా దృష్టికి రాగానే ప్రతి ఒక్కరికి నా వంతు సహాయం అందిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఎప్పుడూ ప్రజలకు తోడుగా నిలుస్తానని అన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎస్ ఆర్ ఎస్ ఫౌండేషన్ చేసిన సహాయానికి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని మీ మంచితనానికి మీరు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాము.

# అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

## - నవాబు పేట్ ఎస్సై అరుణ్ కుమార్






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

టాస్క్ ఫోర్స్ పోలీసులు జరిపిన దాడిలో చట్టము చేతిలో చిక్కిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలమడ గ్రామంలో చోటుచేసుకుంది. నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో అక్రమంగా బ్యాటరీ నకిలీ వాటర్ బాటిల్స్ ను తయారు చేస్తున్నారని పక్కా సమాచారంతో ఆదివారం టాస్క్ ఫోర్స్, పోలీసులు జరిపిన దాడిలో 180 కాటన్ ల నకిలీ బ్యాటరీ వాటర్, యాసిడ్ బాటిల్స్ కాటన్ లు పట్టుపడడం జరిగిందన్నారు. ఒక్క 180 కాటన్ లలో 50 కాటన్ ల యాసిడ్ బాటిల్స్, 134 కాటన్ల బ్యాటరీ వాటర్ బాటిల్స్ పట్టుపడటం జరిగిందన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో మూలమాడ గ్రామానికి చెందిన బంట్వారం భోజిరెడ్డి తన ఇంట్లో నకిలీ బ్యాటరీ డిజిటల్ వాటర్, యాసిడ్ ల ను తయారు చేస్తున్నారని సమాచారం ఉందని తెలిపారు. పక్క సమాచారం తోనే ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, నవాబుపేట్ పోలీసులు వారి ఇంటి పై దాడులు జరిపి సుమారు 134 కాటన్ ల నకిలీ బ్యాటరీ డిస్టిల్ వాటర్ బాటిల్స్, 50 కాటన్ల యాసిడ్ బాటిల్స్ కాటన్ లను టీఎస్ 34 టీ 7010 నెంబర్ గల అశోక్ లిలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. ఈ నకిలీ బ్యాటరీ వాటర్ ను కాలీ బాటిల్స్ లో నింపి తాండూర్ తదితర ఆటోమొబైల్స్ దుకాణాలలో అధికంగా ఉండే చోట అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఈ పట్టుబడిన నకిలీ వాటర్ సుమారు 90 వేల విలువ కలిగి ఉంటుందని అన్నారు. అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం భోజిరెడ్డి, వాహన యజమాని రవికిరణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. డబ్బులు సులభంగా సంపాదించాలని ఈ విధంగా ఎవరైనా అక్రమ వ్యాపారం చేస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# డా. బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న చొక్కంపేట ఆంజనేయులు



**అక్షర విజేత షాబాద్**

డా : బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు – 2024 సంవత్సరమునకు గాను మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు అందుకున్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 8వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ ( బి ఎస్ ఏ ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ,జాతీయ ప్రధాన కార్యదర్శి డా " యు సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా సామాజిక ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేసారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక,, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ హాజరైనట్లు తెలిపారు. అనంతరం డా " బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత చొక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ తమను గుర్తించిన బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క అవార్డు రావడంతో తనపై మరింత భాధ్యత పెరిగిందని అంతే కాకుండా భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలలో పోరాటం చేస్తామని తెలియజేసారు.కార్యక్రమంలో బిఎస్ఏ కార్యదర్శి విష్ణు వర్ధన్, రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామానికి చెందిన అల్లి రవీంద్రకు పాము కాటు...





**అక్షర విజేత వెంకటాపురం(నూగురు )**

ఆదివారం ఉదయం పాత్ర పురం గ్రామ శివారులో ఉన్న పొలం దగ్గరికి పనికి వెళ్లిన అల్లి రవీంద్రకు కుడి కాలు పై పాము కాటు వేసింది వెంటనే రవీంద్ర గట్టిగా అరవడంతో పక్కనే ఉన్న బంధువులు వచ్చి పాము కరిచిన ప్రదేశానికి వచ్చి చుట్టుపక్కల గాలించగా పాము ఆచూకీ తెలిసింది. వెంటనే పాముని చంపి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. ఏ పాము కరిసిందో అని డాక్టర్లు అడుగుతారనే ఉద్దేశంతో సంచిలో పెట్టి హాస్పటల్ కి తీసుకు వచ్చిన కుటుంబ సభ్యులు.హవాక్కైనా హాస్పటల్ వైద్య సిబ్బంది..విషపూరితమైన పాము అని నిర్ధారించిన వైద్యులు చంపిన పామును తీసుకురావడంతో వైద్యులు పామును చూసి సరైన వైద్యం అందించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డ రవీంద్ర అనే యువకుడు.

## రాబోవు ఎన్నికల్లో ముదిరాజులు విజయదుందుభి మోగించాలి

- పార్టీలకతీతంగా ముదిరాజులను గెలిపించాలి
- ముదిరాజుల ఐక్యతను నిరూపించాలి
- ఏ పార్టీలో ముదిరాజులు ఉన్నా మన హక్కుల కోసం పోరాడాలి
- అగ్ర కులాల అణగదొక్కే ధోరణిని ఎదురించాలి
- ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వివేక వంతులు ఎప్పుడైనా గతాన్ని వదిలి భవిష్యత్తును అనుకూలంగా మార్చుకోవాలి. స్థానిక సంస్థలకు వెళ్ళే ముందు కులగణన చేస్తామని ప్రస్తుత సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో హామీ ఇచ్చారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలో చాయి ఇన్ బంకెట్ హాల్ లో వికారాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభను ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం హాజరయ్యారు. విద్య ఉపాధి ఆరోగ్యం రాజ్యాధికారం దిశగా ముదిరాజ్ సంఘం నాయకులు పయనించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు రాజ్యాధికార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ముదిరాజులు అడుక్కునే స్థితికి దిగజారకుండా శాసించేలా ఎదగాలనీ యన్నారు. కింది స్థాయి నుండి ముదిరాజ్ లీడర్ గా ఎదిగేందుకు మనమే సహకరించుకోవాలనీ,ముదిరాజ్ జాతి ఎదిగేందుకు హక్కులు సాధించడానికి పరస్పరం సహకరించాలనీ అన్నారు.ముదిరాజులను బిసి డి నుండి బిసి ఎ కు మార్చాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కోరడంలో కాసాని జ్ఞానేశ్వర్ చొరవ మరవలేదన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి బిసి డిక్లరేషన్ చేసినప్పుడు ముదిరాజులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నాగరగూడలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అక్షర విజేత షాబాద్**

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో బాగంగా ఈ రోజు నాగర్ గూడ గ్రామంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇంటింటికీ తిరిగి కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్,మండల ఉపాధ్యక్షులు పంతులు అనంతం,సురేష్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మహేందర్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్,శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం మండల అధికార ప్రతినిధి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో అసిస్టెంట్ లైన్మెన్ మృతి

**అక్షరవిజేత, మానకొండూరు :**



కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం కేల్లేడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి మానకొండూరు మండలంలోని వివిధ గ్రామాల్లో అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న జోగి నరేష్ (34) అనే అసిస్టెంట్ లైన్మెన్ ఆదివారం విద్యుత్ స్తంభం పై నుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని స్వగ్రామం సిరిసిల్ల జిల్లా చీర్లవంచ గ్రామం కాగా అసిస్టెంట్ లైన్మెన్ గా సుమారు నాలుగు సంవత్సరాలుగా మండలంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు విధి నిర్వహణలో భాగంగా భార్య ఇద్దరు పిల్లలతో కలిసి మానకొండూరు మండలం కొండపలకల గ్రామంలోని ఓ ఇంట్లో కిరాయికి నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నారు చెంజర్ల ఏ ఈ ని ఫోన్లో వివరణ అడగగా అసిస్టెంట్ లైన్మెన్ నరేష్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే మృతి చెందాడని నిర్ధారణ అయినట్లు ఏఈ తెలిపారు.

## పెంతకోస్ చర్చ్ సందర్శించిన పూజల గోపి కృష్ణ



**అక్షర విజేత సిద్దిపేట**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రైస్తవులకు న్యాయం జరుగుతుంది.చర్చి ని సందర్శించి ప్రార్ధన చేసిన స్టేట్ యూత్ ప్రధాన కార్యదర్శి పూజల గోపి కృష్ణ.ఆదివారం రోజు సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు గుండ్ల చెరువు దగ్గరున్న పెంతకోస్ చర్చ్ సందర్శించి న గోపి కృష్ణ.చర్చి గోడలు పెట్టి ఉన్నాయి కానీ పైన స్లాబ్ లేనందున చర్చి యొక్క సంఘస్తులు మరియు పాస్టర్ అమ్మ లూతీయ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపి కృష్ణ వారికి హామీ ఇస్తూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విదాల ఆడుకొంటుందని చర్చి కి కావాల్సిన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రసీనియర్ మైనారిటీ నాయకులు కలిముద్దీన్ సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్ధం లక్ష్మి కౌన్సిలర్ బుచ్చి రెడ్డి మిద్దె రవి మంద పాండు కొత్త మహిపాల్ రెడ్డి ఎర్ర మహేందర్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మందవనజ చోట అజ్మత్ చంది శ్రీనివాస్ జనార్దన్ రెడ్డి మజ్జూరి సురేష్ ప్రవీణ్ రాజు మధు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చి యొక్క సంఘస్తులు పాల్గొనడం జరిగింది..

## ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

ఆడపిల్లను పుట్టనిద్దాం పెరగనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో అంబేద్కర్ కాలనీలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ చిన్నపిల్లలు మహిళలను ముసలి వాళ్లనీ ఇలా వయసుతో సంబంధం లేకుండా హత్యలు, హత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న మృగాలకు కఠినమైన శిక్షలు వేసి మళ్లీ ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న కాలంలో మహిళలకు రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వాలు బాధ్యత నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వనజ, అర్చన, కళావతి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మధుసూదన్ రెడ్డిని ఎన్నుకోవడం హర్ష వ్యక్తం చేసిన కావలి చంద్రశేఖర్



**అక్షర విజేత షాబాద్**

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి వారికి ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖ ర్ ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మధుసూదన్ రెడ్డిని ఆయనకు ప్రజలకు రుణపడి ఉంటామని షాబాద్ మండల తరపున కాంగ్రెస్ పార్టీ తరపున రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అని తెలిపారు రాబోయే కాలంలో మధుసూదన్ రెడ్డి మరెన్నో పదవులు చేపట్టాలని షాబాద్ మండలానికి ప్రత్యేక నిధులు తేవాలని ఆయన కోరారు షాబాద్ మండల తరపున మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు

## ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు బీజేవైఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సభ్యత్వాలు





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**

దేశం భద్రత,అసలైన అభివృద్ధి కేవలం నరేంద్ర మోడీ జీ హయాంలోనే అని,అందుకు మోడీ సారధ్యంలోనే అని అందుకు గాను బిజెపి సభ్యత్వాలు తీసుకోవాలని కోరారు బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్,పద్మ అనిల్ ముదిరాజ్.మోడీ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి.ఉదయం నుండే ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ...తలకొండపల్లి మండల కేంద్రంలో పర్యటన చేస్తూ కల్వకుర్తి తాలూకా ప్రజలు పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు.మోదీకి మద్దతుగా నిలవాలని,దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరడం జరిగిందన్నారు.ప్రజలకు సభ్యత్వం గురుంచి చెప్పగానే స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వన్ని స్వీకరిస్తున్నారని తెలిపారు.బీజేపీ కుటుంబంలోనికి 555 మంది సభ్యులను చేర్చడం సంతోషంగా ఉంది అన్నారు....

## మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చిలుమల సుహాసిని రెడ్డి నియామకం పై హర్షం!

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్!!

**అక్షర విజేత ,శివంపేట**




కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకురాలు అయిన చిలుమల సుహాసిని రెడ్డి ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు . ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు నియోజవర్గం ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.పోరాట పటిమగల సుహాసిని రెడ్డి హయాంలో పార్టీ మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి దర్శన్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాత అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

### - బి వంగ రాజేశ్వర్ రెడ్డి




**అక్షర విజేత,నంగునూర్:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు లో భాగంగా పాలమకుల, అక్కెనపల్లి, కొండంరాజుపల్లి,ఖాతా, అంక్షపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలోని యువత సాదరంగా ఆహ్వానించగా మాణిక్యాలతో మహిళలు హారతి ఇవ్వగా గ్రామ ప్రజలు డబ్బు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారుఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీదేవిశరన్నవరాత్రోత్సవాలల్లో భాగంగా నన్ను మీ గ్రామానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉంది.దుర్గ దేవి ఆశీస్సులతో మీరు ఎల్లప్పుడూసుఖసంతో షాలతోఆయురారోగ్యా లతో అందరూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను,అలాగే ఇంత ఆత్మీయంగా నన్ను మీరందరూ ఆహ్వానిచినందుకుహృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యేళ్ల మాధవ రెడ్డి, మాజీ సర్పంచ్లు దశమంతా రెడ్డి, అక్కెనపల్లి వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్లు ఓజల్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి పబ్బ అనంతరాజయ్య పరమేశ్వర్ నరసింహారెడ్డి సాయి రెడ్డి శ్రీకాంత్ రమేష్ పరశురాములు గ్రామ యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మోడీ పాలనను మరోసారి శ్రీకారం

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ఆధ్వర్యంలో సభ్యత్వాలు

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి బిజెపి అధిక సీట్లు దక్కించు కోవాలంటే ప్రధానమంత్రి మోడీ పాలనలో జరిగిన,జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి అవగాహనా కల్పించాలని కోరారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ముదిరాజ్..బిజెపి సభ్యత్వాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తూరు మండల యువ మోర్చా అధ్యక్షులు శ్రీశేలం ఆధ్వర్యంలో ఎస్సీ పల్లి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి సభ్యత్వాలు ప్రారంభించారు..ఆదివారం ఒక్కరోజునే 70 సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో.మంగలి రమేష్,మహేందర్ రెడ్డి,గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ సభ్యులు మల్లు రవి

- ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
  వనపర్తి ఎమ్ ఎల్ ఏ మెగరెడ్డి
- వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి..
- డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి....
- తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల లో భాగంగా దర్శించుకున్న...
- నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి..
- ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్..
- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ
  గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య




**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**

జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానములో ...వీరికి మంగళ వాయిద్యాలు, ఆలయ సంప్రదాయాల ప్రకారం సాధారంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.... దర్శనంతరం తీర్థ ప్రసాదాలు , దైవ ఆశీర్వచనాలు ఆలయ అర్చకులు అందజేశారువీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారుమెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా చిలుమల సుహాసిని రెడ్డి నియామకం పై హర్షం!

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్!!అక్షర విజేత ,శివంపేట.కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకురాలు అయిన చిలుమల సుహాసిని రెడ్డి ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు . ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు నియోజవర్గం ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.పోరాట పటిమగల సుహాసిని రెడ్డి హయాంలో పార్టీ మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి దర్శన్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు జన్మదిన వేడుకలు

**అక్షర విజేత డి హిరేహల్**



అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండల పరిధిలోని హిర్దేహాల్ గ్రామము సమీపంలో రాయదుర్గం నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు మన అందరి ప్రియతమ నాయకుడు శ్రీ కాపు రామచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.రాయదుర్గం నియోజక వర్గం వ్యాప్తంగా కాపు రామచంద్రారెడ్డి అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రియతమ నేత జన నాయకుడు శ్రీ కాపు రామచంద్రారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.శ్రీ కాపు రామచంద్రారెడ్డి తమ అభిమానుల మధ్యలో కేక్ కట్ చేసి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున పలకరించి స్వయంగా తానే అభిమానులకు విందు భోజనం వడ్డించి మీరు నా మీద పెట్టుకున్న రాయదుర్గం ప్రజల అభిమానాన్ని ఎప్పటికి మర్చిపోలేని ఆత్మీయ సంభంధం అని శ్రీ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు.తమ అభిమానులకు ఏ కష్టంలో సుఖంలో ఏ సమయంలో కూడ మీకు అండగ ఉంటానని తమ అభిమానుల ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీమతి కాపు భారతి యువ నాయకుడు కాపు ప్రవీణ్ రెడ్డి గారువారి కుటుంబ సభ్యులు ఎం వన్నురస్వామి యు చంద్ర రెడ్డి ఈశ్వర రెడ్డి బోర్ వేల్ నాగిరెడ్డి,రాళ్ళ తిమ్మరెడ్డి కేశవ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఓబుళాపురం మల్లికార్జున గొల్ల సురేష్ తిమ్మలాపురం బసవరాజు పులకుర్తి చంద్ర గన్ని గౌడ విజయ గౌడ ధర్మేంద్ర గౌడ మాధవ రెడ్డి గౌని లక్ష్మీకాంత రెడ్డి కల్యం సురేష్ సోమలాపురం మేఘనాత్ రెడ్డి కాదలురు హనుమంత రెడ్డి బిటిపి గోవిందాబెలోడోరా మంజినేయులుశివ కుమార్ టౌన్ ముస్తక్ వలి భాష సత్తిష్ వాల్మికి పవన్ కుమార్ ఎస్టీ సిద్దప్ప,వైజాగ్ రవి, వైజాగ్ రిబ్కా,పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలం
- బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కే మాధవరెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ పరిధిలోగల కొత్తగడి సమీపంలో ఉన్న బంగారు మైసమ్మ ఆవరణలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగారు మైసమ్మ సమీపంలో ఉన్న చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ నీళ్ల బాటల్లను తీసేసి దేవాలయ చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండే విధంగా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా గతంలో గుంతల మయంగా ఉన్న రోడ్లను బాగు చేశామని, ప్రస్తుతం బంగారు మైసమ్మ దగ్గర ఉన్న చెత్తచెదారాన్ని తీసేసి పరిశు భ్రంగా ఉండే విధంగా చూసామని అన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశు భ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నరేష్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం చివ్వేంల మండలం

### ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని మరియు పురాతన కట్టడాలను సందర్శించి పర్యటించిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ...

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంతో పాటు పర్యాటక అభివృద్ధికి రూ? 2.5 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.ఉండ్రుగొండ గుట్టను తెలంగాణలోనే నెంబర్ వన్ టూరిజం స్పాట్ గా మారుస్తామని అన్నారు.ఉండ్రుగొండ సందర్శనకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.పలు అభివృద్ధి కార్యక్రమాలకి త్వరలోనే శ్రీకారం చుడతామని తెలిపారు.పర్యటనలో భాగంగా పర్యాటక,వివిధ హోదాల్లో ఉన్న అధికారులు మరియు ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దసరా సందర్భంగా పోలీస్, ప్రెస్ క్లబ్

# స్నేహపూర్వకంగా క్రికెట్ మ్యాచ్‌ని నిర్వహించారు





**అక్షర విజేత గార్ల**

క్రీడా పోటీల్లో గెలుపు ఓటమి సహజమని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. ఆదివారం గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి మినీ క్రీడా మైదానంలో గార్ల బయ్యారం సర్కిల్ పోలీస్ గార్ల బయ్యారం విలేకరులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్లో టాస్ నెగ్గిన గార్ల విలేకరుల జట్టు బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ పోలీస్ జట్టు 10 ఓవర్లకు గాను 90 పరుగులు చేయగా బ్యాటింగ్ గార్ల విలేకరుల జట్టు 46 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు అనంతరం బయ్యారం విలేకరుల జట్టు పోలీస్ జట్టు జరిగిన మ్యాచ్ లో పోలీస్ జట్టు 86 పరుగులు తీసి 4 వికెట్లతో నష్టపోగా 9 ఓవర్లో 4 బంతులు మిగలగా రెండు బంతులలో 6 వికెట్ల తేడాతో బయ్యారం విలేకరులు జట్టు విజయాన్ని సాధించారు ప్రథమ స్థానంలో నిలిచిన బయ్యారం విలేకరుల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిన పోలీస్ జట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను కైవసం చేసుకున్న బయ్యారం ఎస్ ఐ తిరుపతికి సీఐ రవికుమార్ బహుమతులను ప్రధానం చేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను శారీరకంగా మానేసికంగా ఉల్లాసానికి ద్రోహదా పడతాయని స్నేహపూర్వకంగా ఈ క్రికెట్ మ్యాచ్ లో ఓటమి పొందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురి కాకుండా గెలుపు పొందినందుకు కృషి చేయాలని అన్నారు క్రీడా పోటీల్లోని పాల్గొన్న విలేకరులు జట్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ క్రికెట్ పోటీలకు వ్యాఖ్యాతగా మాలోతు శాంతి కుమారు వ్యవహరించారు ఈ కార్యక్రమంలోని గార్ల ఎస్ ఐ .జినత్ కుమార్, బయ్యారం ఎస్ ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది గార్ల బయ్యారం విలేకరులు జట్టు సోమయ్య, సురేందర్ సతీష్ సంపసాల వెంకటేశ్వర్లు నీలం శ్రీనివాస్ వెంకట్ రమణ ప్రశాంత్ రాము పవన్ కుమార్ మండలం రవి గద్దపాటి నరసింహారావు తాళ్లపల్లి రాజశేఖర్ కామంచి కిరణ్ ప్రభాకర్ రెడ్డి సింగర రమేష్ ఇంద్ర రెడ్డి థామస్ జనార్దన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్‌కు వినతి పత్రం ఇచ్చిన ప్రైవేట్ కళాశాల లెక్చరర్స్



**అక్షర విజేత నర్సంపేట /**

తెలంగాణా గ్రామీణ ప్రాంత కళాశాలలు ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించితే గ్రామీణ ప్రాంత ప్రైవేటు కలశాలాల జీవితాలు బాగుపడతాయని అందరం కలలు గన్నాము. కాని కన్న కలలు తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించినాక ఆవిరైనవి. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురైన మేము మార్పు కోసం కొత్త ప్రభుత్వానికి మద్దతు పలికి ఈ ప్రభుత్వం లో ఆశలు నెరవేరుతాయని ఆశ పడ్డాము. కాని ఈ ప్రభుత్వం కనీసం మా విజ్ఞప్తులను స్వీకరించి సమాధానం చెప్పలేకుండా దాటవేస్తున్నది. కొత్త ప్రభుత్వం పరిపాల నకు వచ్చి దాదాపుగా పదకొండు నెలలు, గత ప్రభుత్వం విడుదల చేసిన ఉపకార వేతనాలు ప్రభుత్వం దగ్గర టోకెన్లు వచ్చి ఆగి ఉన్నవి. దాదాపు సంవత్సరం అయినది మా పరిస్థితి పెనంలో నుండి పొయ్యిలో పడ్డట్లుగా తయారైనది. కొంత మంది ప్రైవేటు కళాశాల మానేజిమెంట్లు ఒత్తిడికి గురై హార్ట్ అట్టాక్ లకు గురి కాగా మరికొంత మంది ఆత్మహత్య లకు పాల్పడ్డారు. ఇలాంటి స్థితి ఇలాగే కొన సాగితే ఎంతో మంది అత్యహత్యలకు ఈ ప్రభుత్వం కారకురాలవుతుంది. కావున దయా మయులైన తమరు మా పరిస్తితిని అర్థం చేసుకొని తక్షణమే బకాయిలుగా ఉన్న బోధనా రుసుమును చెల్లించేటట్లుగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాగలరని పెండింగ్ లో ఉన్న మూడు సంవత్సారాల (2021-2022, 2022-2023 , 2023-2024) బకాయిలను ఇప్పించగలరని వినమ్రంగా తమకు విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఎద్దుల కాటన్ బట్టల షాపు ప్రారంభం.!

## - హాజరైన సినీ నటుడు సుమన్, ఎమ్మెల్యే మేఘ రెడ్డి







**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి బిజినెస్ అనేది లాభాల కోసం కాకుండా నాణ్యతగా కొనసాగితే తద్వారా నమ్మకాన్ని కలిగించి బిజినెస్ చేయాలని సినీ నటుడు సుమన్ అన్నారు. ఆదివారం ఎద్దుల కాటన్ బట్టల షాప్ ప్రారంభ కార్యక్రమానికి ఆయనతో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఎద్దుల కాటన్ బట్టల షాప్ ని ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో యువతకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉపాధి బాగుంటేనే దేశ ప్రగతి బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల కాటన్ బట్టల షాప్ నిర్వాహకులు ఎద్దుల సూర్యా రెడ్డి, ఎద్దుల మహేశ్వర్ రెడ్డి, ఎద్దుల సురేందర్ రెడ్డి వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రుల భాగంగా అన్నదాన కార్యక్రమం





**అక్షర విజేత నంగునూర్:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మపయిల్లి గ్రామంలో మహంకాళి అమ్మవారి గుడి సన్నిధిలో శ్రీదేవి శరన్న నవరాత్రుల్లో భాగంగా రెడ్డి సంఘం, మరియు ది రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానకార్యక్రమాన్ని చల్లారం లక్ష్మి వైఫ్ ఆఫ్ కీర్తిశేషులు చల్లారం లింగారెడ్డి వారి కుమారులు చల్లారం బలరామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, అన్నసంతర్పణ దాత చల్లారం బలరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపటం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నదాత రెడ్డి సంఘం సభ్యులు రాక్ స్టార్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు, అమ్మవారి భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు బాసటగా నిలిచిన గ్రామ మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి



**అక్షర విజేత మరిపెడ:-**

మరిపెడ మండలం గుండెపుడి గ్రామపంచాయతీ పరిధిలోని ఇటీవల కాలంలో గాలివాన బీభత్సానికి చెట్లు కూలి దళితుల ఇండ్లు నీలమట్టం అయినా విషయం తెలిసింది. దళిత కుటుంబాల ఇల్లు నేలమట్టం అవడం తెలుసుకున్న గ్రామ మాజీ బిఆర్ఎస్ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి కాలనీలో వారిని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఘటన జరిగిన నాలుగు రోజులు అవుతున్న అధికారులు వచ్చి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారికి తక్షణమే సాయం కింద ఎలాంటి సాయం చేయలేదని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు కూలడంతో ఇంటిలోని సామాన్లు మొత్తం ధ్వంసమయింది. వారికి తన వంతు సహాయం బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూకల కిరణ్ రెడ్డి మాజీ ఎంపిటిసి పులుసు రంజిత చిరంజీవి శ్రీనివాస్ వడ్లకొండ బాబు వడ్లకొండ వెంకన్న రాంపొంగు యశ్వంత్ వడ్లకొండ రవి వడ్లకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## - 4వ రోజు సందర్భంగా మహా గౌరీ అలంకరణ





**అక్షరవిజేత, దేవరకొండ**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహెూత్సవంలో భాగంగా 4 వ రోజు ఆదివారం శ్రీ వాసవి మాత మహా గౌరి అలంకారంతోను రాజేశ్వరి మాత గాయత్రి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చాయు 108 మంది వాసవి మహిళలచే వివిధ రకాల ప్రసాదాలు తీసుకొచ్చి నైవేద్య కార్యక్రమం నిర్వహించారు. సహస్ర కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య కోశాధికారి సముద్రలు ఆనంద్ దాచేపల్లి రమేష్ కల్పన కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉప్పల శ్రీనివాసులు శ్రీలత బండారు జనార్దన్ మోహనమ్మ నీల బాలస్వామి కవిత నీలా హరిబాబు మాధవి నీల రవికుమార్ స్వాతి మిర్యాల భర్తయ్య నీల అశోక్ బెల్లూరి సునీత ధనరాజ్ కొరివి లక్ష్మయ్య యశోద వాసవి మహిళా సభ్యులు బెజవాడ మల్లేశ్వరి గార్లపాటి రజిని కుంచకూరి సంధ్య చేదేళ్ల శ్రీదేవి వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు తణుకునూరు విజయ కార్యదర్శి మంచికంటి పద్మ కోశాధికారి కుంచకూరి శిరీష తదితరులు పాల్గొన్నారు

## అసంఘటిత రంగా కార్మికులకు అండగా నిలుస్తున్న సిపిఎం

### -హమాలీ శాఖ ల మహాసభ లో-పాలడుగు భాస్కర్



**అక్షర విజేత గార్ల**
గార్ల:అసంఘటిత రంగాల కార్మికులకు అండగా నిలిచి వారి హక్కుల పోరాటం లో ఎర్రజెండా చాంపియన్ గా పోరాటం చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు లిస్దానిక వర్తక సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన సిపిఎం నాలుగు హమాలీ శాఖల మహాసభలో మాట్లాడారు.హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ధరల పెరుగుదల కు పోరాటాలు చేస్తుందన్నారు ముందుగా సిపియం జెండాను సినియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించారు ఈ మహాసభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ జిల్లా నాయకులు భూక్య హరి నాయక్ ,కందునూరి కవితా, మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు,కె.ఈశ్వర్ లింగం,యం.నాగమణి,నాయకులు అలవాల రామకృష్ణ, ఎస్.నాగరాజు, జి.వీరభద్రం, వి.ఇస్తారి,సర్వయ్య,ప్రవీణ్, సర్వర్, మల్లయ్య,కె మహేశ్వరావు తదితరులు ఉన్నారు

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత కృష్ణ**
కృష్ణ మండలంలోని కున్సి గ్రామంలో శ్రీ మారేమవ్వ గుడి దగ్గర దేవి నవరాత్రి ఉత్సవాలు అలాగే తెలంగాణ రాష్ట్ర పండగ అయిన బతుకమ్మ పండగ అయిదవ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు మహిళలంతా తీరొక్క పువ్వులతో బొడ్డెమ్మను పేర్చి బతుకమ్మ ఆట పాటలతో ఎంతో సంప్రదాయంగా పూజించారు తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ పండగ అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలందరూ పెద్ద ఎత్తున పాల్గొన ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు

## దేవి శరన్న నవరాత్రుల మహొూత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన పట్టణ ఆర్య వైశ్య సంఘ నాయకులు



**అక్షరవిజేత,దేవరకొండ**
దేవి శరన్న నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరగనున్న దేవి శరన్న నవరాత్రుల మహొూత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు ఆహ్వానం పలికిన పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ళ వెనక్తేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బ రావు,ఉప అధ్యక్షులు గోవింద్ కొండయ్య, నీల బుచ్చయ్య,ఇమ్మడి భద్రయ్య, పురుషోత్తం,ప్రజా ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణంలో సహాయ నిర్మాతలుగా భాగస్వామ్యం తీసుకున్న గార్ల పుర ప్రముఖులు

**అక్షర విజేత గార్ల**



ఆదివారం నాడు విశ్వ న్యాయవాద కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాల చరిత్రను సినిమా రూపంలో తెలంగాణ సమాజానికి వివరించడం కోసం గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా వెంకటరెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, తోట కొండలరావు, ముద్దోదు నరేష్ తదితరులు బాధ్యతలను స్వీకరించారు.

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు

- ఏ ప్రభుత్వమైనా అధికారులు భాగస్వాములుగా ఉండాలి
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- బతుకమ్మ ఘాట్ల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి
- మహిళలను ఇబ్బందులు పెడుతున్న మునిసిపల్ పాలకవర్గం
- మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్స్ పదవికి రాజీనామా చేయాలి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్



**అక్షర విజేత సిద్దిపేట**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కొందరు అధికారులు తమ ఇష్టం వచ్చినట్లుగా చేస్తున్నారని ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వము అధికారంలో ఉన్న అధికారులు ప్రభుత్వములో భాగస్వాములు కావాలని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసే పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకపోవడంలో అధికారులు సిబ్బంది పాత్ర ఉందని అన్నారు. కొందరు అధికారులు ఇంకా కేసీఆర్ ప్రభుత్వం ఉందని భ్రమలో ఉన్నారని ఇప్పటికైనా అలాంటి అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని అన్నారు. ఇలా ప్రవర్తించడం పట్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇబ్బందులు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని పలు చెరువుల వద్ద బతుకమ్మ ను వేసేందుకు చెరువులోకి వచ్చే మహిళలు ఇబ్బందులు పడుతున్నారని సరైన విద్యుత్ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. బతుకమ్మ ఘాట్లను శుభ్రంగా ఉంచడంలో మునిసిపల్ పాలకవర్గం విఫలమైందని అన్నారు. అధికారులు కూడా పాలకవర్గానికి తొత్తులుగా మారారని అన్నారు. మహిళలకు సౌకర్యాలు కల్పించడంలో మునిసిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు విఫలమై అయినందున వెంటనే నైతిక బాధ్యత వహించే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇలాగే వివరిస్తే ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ యువజన నాయకులు నజ్జు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

- నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తా
- యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా
- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి
- జమ్మికుంట లో పట్టభద్రులతో సమావేశం



**అక్షరవిజేత, హుజురాబాద్ :**
రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలోని సాహితి జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన వివిధ గ్రామాల పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఓటరు నమోదు పై అవగాహన కల్పించారు రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని 4 ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు తన సొంత ఖర్చుతో ఒక వృత్తి నైపుణ్య కేంద్రం తో పాటు పోటీ పరీక్షలకు సిదమవుతున్న వారికి ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీకి కృషిచేస్తానని అన్నారు చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన పోరాడుతానని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలుచేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు డిఏ పెంపు ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## సోమగాని పుష్పలత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు జి. జగదీశ్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ ..





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**
బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, పెద్ద అక్క సోమగాని పుష్పలత అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి. జగదీశ్ రెడ్డి, మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్. పుష్పలత మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక కిల్లా బజారులోనే శ్రీ రామాంజనేయ స్వామి గుడిలో సిరందాసు సుదర్శన్ దంపతులు గుడికి 25 కుర్చీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహస్ర అధ్యక్షురాలు సిరందాసు శివపార్వతి, పూర్ణ శైలజ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ మనం యాదమ్మ, డిసి మోర శ్రీదేవి, నారని బాలమణి, పున్న ఉమా, ముసిని రమేష్, ఇడం రవికుమార్, సిరందాసు వెంకటేశ్వర్లు, గుండు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ మొబైల్స్‌కు ఆర్థిక సాయం



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:**
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల ప్రధాన రహదారిపై ఉన్న శ్రీ లక్ష్మీ మొబైల్స్ గత మూడు సంవత్సరాలుగా బాలరాజుకు జీవనోపాధిగా ఉండటంతోమం గళవారం షార్ట్ సర్క్యూట్ వల్ల షాప్ దగ్ధమైందని తెలుసుకొని యజమాని బాలరాజ్ విగ్రం రాజన్ గౌడ్ బాలరాజుకు అడిగి తెలుసుకోవడం జరిగింది తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.షాపులో సుమారు మూడు లక్షల రూపాయల సామాన్లు దగ్ధమైనట్లు యజమాని చెప్పారు బాలరాజుకు మొబైల్ షాపు జీవనోపాధిగా ఉండడంతో విగ్రం రాజన్ గౌడ్ సాయం అందించడం జరిగింది రాజన్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లవేళలా తన వంతు సహాయాన్ని అందిస్తానని బాలరాజుకు ధైర్యం చెప్పడం జరిగింది.